teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్


నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 215 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 4 డిసెంబర్ 2024 | పేజీలు : 08 | వెల ` 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## హైడ్రాకు భారీ నిధుల కేటాయింపు

నిర్వహణకు, వాహనాలకు రూ.50 కోట్లు విడుదల ఈ మేరకు పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ




.. వివరాలు 2లో




# కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధికి కసరత్తు

**అవసరాలకు అనుగుణంగా డీపీఆర్‌కు ఆదేశాలు**


**ఈ మేరకు నియామకమైన ప్రత్యేక కమిటీ**

**ఐదేండ్ల ప్రణాళికతో కసరత్తులు**

**రాష్ట్రంలో ఉస్మానియా తర్వాత అంతటి ప్రాధాన్యం ఉన్న కాకతీయ యూనివర్సిటీ ఇన్నాళ్లూ వివాదాలకు అడ్డాగా మారింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం వర్సిటీ ప్రక్షాళనపై ఫోకస్ పెట్టింది.**

తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 03 (తీన్మార్ న్యూస్): ఇప్పటికే కేయూ భూముల ఆక్రమణలపై విజిలెన్స్ విచారణ జరిపిస్తుండగా, ఇప్పుడు వర్సిటీలో సమూల మార్పులపై కసరత్తు చేస్తోంది. వర్సిటీ అవసరాలకు అనుగుణంగా వివిధ ప్రతిపాదనలతో డీటైల్డ్‌ప్రాజెక్టు రిపోర్టు (డీపీఆర్) తయారు చేయాల్సిందిగా ఆదేశాలిచ్చింది. ఇందుకు ఓ ప్రత్యేక కమిటీని కూడా నియమించింది. కేయూ పరిధిలో నెలకొన్న సమస్యలతో పాటు వసతుల కల్పన తదితర అంశాలపై డీపీఆర్ కమిటీ సభ్యులు

మిగతా 2 లో




# పంచాయతీరాజ్ చట్టసవరణపై కసరత్తు

**రిజర్వేషన్ల కాలపరిమితిలో మార్పుకు సన్నద్ధం**

**కలెక్టర్, ఉప సర్పంచ్ అధికారాలకు కోతవిధించే అవకాశం**

**త్వరలోనే పంచాయతీ ఎన్నికలకు నగరా**

త్వరలోనే పంచాయతీ ఎన్నికలకు నగరా మోగనుంది. అయితే అది బీసీ కులగణన తర్వాతే. అందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. తెలంగాణలో 12,992 పంచాయతీలున్నాయి. సర్పంచ్ కాల పరిమితి ముగియడంతో స్పెషల్ ఆఫీసర్ పాలనలో పంచాయతీలు నడుస్తున్నాయి. బీసీ రిజర్వేషన్ల పెంచుతామని కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల హామీ ఇవ్వడంతో అందుకు తగ్గట్టుగా ఇప్పుడు బీసీ కుల గణన జరుగుతోంది. ఈ సర్వే తర్వాత బీసీ జనాభా దామాష పద్ధతిన పంచాయతీలు బీసీలకు రిజర్వే చేయనున్నారు. అయితే ఇందు కోసం పంచాయతీ రాజ్ బిల్లులో మార్పులు చేయాల్సి ఉంది.

- హైదరాబాద్, డిసెంబర్ 03 (తీన్మార్ న్యూస్)

## ఇంటి అనుమతులు ఇక సులభతరం

**అందుబాటులోకి రానున్న బిల్డ్ నౌ యాప్**

**యాప్ ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు**



.. వివరాలు 2లో



## రూ.5827 కోట్లతో జిహెచ్ఎంసి అభివృద్ధి పనుల ప్రారంభం

**ఇప్పటికే పనులకు పరిపాలన అనుమతులు మంజూరు**

**ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవెలప్ మెంట్ విభాగం పరిధిలో రూ.5827 కోట్లతో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను వర్చువల్ గా ప్రారంభించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.**

హైదరాబాద్, డిసెంబర్ 03 (తీన్మార్ న్యూస్): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) పరిధిలో హెచ్సీఐటీఐ ఫేజ్-1లో రూ.3446 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. సీఎం రేవంత్ రెడ్డి. ఇప్పటికే ఈ పనులకు పరిపాలన

మిగతా 2 లో

## డిసెంబర్ 7న ఆటో డ్రైవర్ల బంద్

**తెలంగాణ రాష్ట్ర ఆటో డ్రైవర్స్ యూనియన్ జేఏసీ**

**ఈనెల 6న ఆటో సంఘాల నాయకులతో మంత్రి చర్చలు**

హైదరాబాద్, డిసెంబర్ 03 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 7న ఒక రోజు తలపెట్టిన రాష్ట్ర బంద్ యథాతథంగా కొనసాగుతోందని, తెలంగాణ రాష్ట్ర ఆటో డ్రైవర్స్ యూనియన్ జేఏసీ తెలిపింది. ఈ బంద్‌పై కొన్ని ఆటో సంఘాల నాయకులు బంద్ లేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారని

మిగతా 2 లో



## విద్యార్థుల ఆత్మహత్యలపై మంత్రి వెంకటరెడ్డి ఆవేదన



**చదువులు పేరుతో మానసిక ఒత్తిడికి గురి చేయవదద్దు**

**కళాశాలల యాజమాన్యాలకు సూచనలు**

హైదరాబాద్, డిసెంబర్ 03 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ కాలేజీల్లో విద్యార్థుల ఆత్మహత్యల పై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆవేదన చెందారు. చదువులు పేరుతో విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి చేయవద్దని కళాశాలల యాజమాన్యాలకు సూచించారు. అలా వ్యవహరిస్తున్న విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. పదిరోజుల

మిగతా 2 లో



## ఇందిరమ్మ ఇండ్ల యాప్‌ను ప్రారంభించనున్న ముఖ్యమంత్రి

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి**

ఖమ్మం, డిసెంబర్ 03 (తీన్మార్ న్యూస్): డిసెంబర్ 5న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల యాప్‌ను ప్రారంభించబోతున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలో పర్యటన సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పదేళ్లలో గ్రామాల్లో ఒక్క ఇల్లు కూడా

మిగతా 2 లో

## హైదరాబాద్‌లో రెండో అతిపెద్ద ఫ్లైఓవర్‌ను ప్రారంభం

**రూ. 636 కోట్లతో జూ పార్క్ - ఆరాంఘర్ ఫ్లైఓవర్**



హైదరాబాద్, డిసెంబర్ 03 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ లో రెండో అతిపెద్ద ఫ్లైఓవర్ ను ప్రారంభించారు సీఎం రేవంత్ రెడ్డి. మంగళవారం జూ పార్క్ - ఆరాంఘర్ ఫ్లైఓవర్ ప్రారంభించారు సీఎం రేవంత్ రెడ్డి. రూ. 636 కోట్లతో నిర్మించిన ఈ ఫ్లైఓవర్ 24 మీటర్ల వెడల్పు, 4.4 కిలోమీటర్ల వెడల్పు ఉంది. ఈ క్రమంలో సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ ప్రపంచంతో

మిగతా 2 లో



## బ్యాంకింగ్ చట్టాల బిల్లుకు లోక్ సభ ఆమోదం

02

**నామినీల ఎంపికను నలుగురికి పెంచాలని నిర్ణయం**

## టెట్ వాయిదావేయాలని అభ్యర్థుల డిమాండ్

**అటు టెట్ ఇటు యూజీసీ నెట్ రెండు పరీక్షలు ఒకే తేదీల్లోనే**

**ఒకటి రాయాలంటే మరోటి వదులుకోవల్సిన పరిస్థితి**

02

# పంచాయతీరాజ్ చట్టసవరణపై కసరత్తు




**హైదరాబాద్, డిసెంబర్ 03 (తీన్మార్ న్యూస్):** త్వరలోనే పంచాయతీ ఎన్నికలకు నగరా మోగనుంది. అయితే అది బీసీ కులగణన తర్వాతే. అందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. తెలంగాణలో 12,992 పంచాయతీలున్నాయి. సర్పంచ్ కాల పరిమితి ముగియడంతో స్పెషల్ ఆఫీసర్ పాలనలో పంచాయతీలు నడుస్తున్నాయి. బీసీ రిజర్వేషన్ల పెంచుతామని కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల హామీ ఇవ్వడంతో అందుకు తగ్గట్టుగా ఇప్పుడు బీసీ కుల గణన జరుగుతోంది. ఈ సర్వే తర్వాత బీసీ జనాభా దామాష పద్దతిన పంచాయతీలు బీసీలకు రిజర్వే చేయనున్నారు. అయితే ఇందు కోసం పంచాయతీ రాజ్ బిల్లులో మార్పులు చేయాల్సి ఉంది. అందుకు తగ్గ ట్టుగా వచ్చే శాసనసభ సమావేశాల్లో పంచాయతీ రాజ్ బిల్లులో సవరణలు చేయనున్నారు. కేవలం బీసీ రిజర్వేషన్ల కోసమే కాకుండా మరి కొన్ని మార్పులు ఉండే అవకాశం ఉందని పంచాయతీ రాజ శాఖ అధికారులు చెబుతున్నారు. బీఆర్ఎస్ సర్కార్ హాయంలో అంటే 2018లో పంచాయతీ రాజ్ బిల్లు తీసుకువచ్చింది. అందులో పదేళ్ల కోమారు అంటే రెండు టర్మ్‌ల తర్వాతే రిజర్వేషన్ల మార్పుపై నిర్ణ యం తీసుకునేలా చట్టంలో పేర్కొంది. అంతకు మునుపు ప్రతీ ఐదేళ్లకు రిజర్వేషన్లు మార్పు ఉండేది. కాని కేసీఆర్ హాయంలో దాన్ని పదేళ్లకు చేసింది. ప్రతీ ఐదేళ్లకు రిజర్వేషన్ల మార్పు వల్ల ఎన్నికలు ఆలస్యం అవుతున్నాయని, అభివృద్ధి కుంటుపడుతుందని అప్పటి ప్రభుత్వం చెప్పింది. ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ సర్కార్ దీన్ని ఐదేళ్లకు కుదించేందుకు సిద్ధమవుతోంది. ఈ మేరకు బిల్లులో మార్పులు తెచ్చేందుకు పంచాయతీరాజ్ శాఖ సిద్ధమవుతోంది. ప్రస్తుత పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం సర్పంచ్‌లను సస్పెండ్ చేసే అధికారం కలెక్టర్లకు ఉంది. అయితే సర్పంచ్‌లు ప్రజల చేత ఎన్నుకోబడిన వారు. వారిని తొలగించే అధికారం కలెక్టర్లకు కట్టబెట్టడంపై విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా సర్పంచ్‌లు దీన్ని వ్యతిరేకించారు. ప్రజా ప్రతినిధులు ఈ అధికారాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇందుకు రేవంత్ సర్కార్ సానుకూలంగా స్పందించింది. వచ్చే బిల్లులో ఈ మేరకు కలెక్టర్ అధికారాలకు కోత పడనుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఉప సర్పంచ్‌లకు చెక్ పవర్ కట్టబెట్టింది. దీంతో పంచాయతీలో సర్పంచ్ ఏ పని చేయాలన్నా ఉప సర్పంచి సంతకం పెడితేనే నిధులు విడుదల అయ్యే పరిస్థితి. దీంతో చాలా పంచాయతీల్లో సర్పంచ్ ఓ పార్టీ వ్యక్తి అయితే, ఉప సర్పంచ్ మరో పార్టీ వ్యక్తి ఎన్నికవడం జరిగింది. దీంతో ఇద్దరి మధ్య ఘర్షణ ఆ పంచాయతీ అభివృద్ధి కుంటుపడే పరిస్థితులు ఏర్పడ్డాయి. అయితే అప్పటి ప్రభుత్వం ఉపసర్పంచ్‌కు చెక్ పవర్ ఇవ్వడం ద్వారా సర్పంచ్ అవినీతికి పాల్పడకుండా ఉంటారన్న ఉద్దేశాన్ని వెలిబుచ్చింది. అయితే దీనిపై సర్పంచ్లు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారు. సర్పంచ్‌తో సమానంగా ఉప సర్పంచ్‌కు చెక్ పవర్ ఇస్తే తమ పదవికి విలువ ఏంటని పార్టీ వేదికలపైన ప్రశ్నించిన సందర్భాలున్నాయి. వచ్చే బిల్లులో ఉప సర్పంచ్లకు చెక్ పవర్ రద్దు చేసే దిశగా పంచాయతీ రాజ్ బిల్లులో మార్పులున్నాయి. ఉప సర్పంచ్‌కు బదులు పంచాయతీ కార్యదర్శికి ఆ అధికారం ఇచ్చే అవకాశం ఉంది.పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయాలంటే ఇద్దరు పిల్లలు మాత్రమే ఉండాలి. ఇద్దరు కన్నా ఎక్కువ మంది పిల్లలు ఉంటే వారు పోటీకి అనర్హులు. అయితే మున్సిపల్ చట్టం ప్రకారం మున్సిపాలిటీల్లో కార్పోరేటర్లకు, మున్సిపల్ ఛైర్మన్లకు ఇలాంటి నిబంధన లేదు. అదే రీతిలో కార్పోరేషన్లలో కార్పోరేటర్లకు, మేయర్ ఎన్నికకు ఈ నిబంధన లేదు. కేవలం పంచాయతీ రాజ్ చట్టంలోనే పేర్కొనడంపై విమర్శలు వచ్చాయి. దీన్ని మార్చాలన్న డిమాండ్ ఉంది. ఈ దఫా అసెంబ్లీసమావేశాల్లో ఈ దిశగా మార్పు ఉండే అవకాశం ఉంది. సర్పంచ్‌లకు ముగ్గురు పిల్లలు ఉంటే పోటీ చేయరాదన్న నిబంధన తొలగించి పోటీకి వెసులుబాటు కల్పించవచ్చు.ప్రతీ మండలంలో జనాభాను బట్టి ఎంపీటీసీ స్థానాలు ఉంటాయి. ప్రతీ ఐదు వేలమందికి ఓ ఎంపీటీసీ ఉండే అవకాశం ఉంది. అయితే మారిన జనాభా నిష్పత్తిని బట్టి ఎంపీటీసీల సంఖ్య పెరగలేదు. తెలంగాణలో అత్యధిక సంఖ్యలో ఉన్న మండలాలు ఉన్నాయి. ఐదు కన్నా తక్కువ మంది ఎంపీటీసీలున్న మండలాలు ఉన్నాయి. అత్యధికంగా ముత్యంపేట (22 ఎంపీటీసీలు), పెద్దపల్లి (21 ఎంపీటీసీలు) నాగర్ కర్నూల్ (20 ఎంపీటీసీలు), భద్రాచలం (20 ఎంపీటీసీలు) ఉన్నారు. అతి తక్కువగా నాగంగాపురం (4 ఎంపీటీసీలు) వంగర (4 ఎంపీటీసీలు), వస్రి (5 ఎంపీటీసీలు), తాడేపల్లి (5 ఎంపీటీసీలు),అదిలాబాద్ (5 ఎంపీటీసీలు) పాద్మానగర్ (5 ఎంపీటీసీలు) ఉన్నారు. అయితే ప్రతీ మండలానికి కనీసం ఐదుగురు ఎంపీటీసీలు ఉండేలా పంచాయత్ రాజ్ చట్టంలో మార్పులు తీసుకురానున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల యాప్‌ను ప్రారంభించనున్న ముఖ్యమంత్రి

మొదటి పేజీ తరువాయి


నిర్మించి ఇవ్వలేదని విమర్శించారు. తాము మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇండ్లు ఇస్తున్నామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఏ దళారికి రూపాయి ఇవ్వాల్సిన పనిలేదన్నారు. గత ప్రభుత్వం పెద్దోళ్ల కోసం నిర్ణయాలు తీసుకుని పేదోళ్లను మర్చిపోయిందని మండిపడ్డారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా అర్హులైన పేదవారికి ఇండ్లు ఇస్తుందని పొంగులేటి స్పష్టం చేశారు.
నమ్మి రాజ్యం అప్పగిస్తే కొల్లగొట్టారు.
సరిగ్గా సంవత్సరం క్రితం ఇదే రోజు ప్రజలు పదేళ్ల నిరంకుశ పాలనకు చరమగీతం పాడి ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని మంత్రి తెలిపారు. మాయమాటలు నమ్మి రాజ్యం అప్పగిస్తే గత పాలకులు సంపద కొల్లగొట్టారని ఫైర్ అయ్యారు. వరి వేస్తే ఉరి అని గత సర్కారు అంటే ఇందిరమ్మ ప్రభుత్వం రూ.500 బోనస్ ఇచ్చిందన్నారు.

## హైదరాబాద్ లో రెండో అతిపెద్ద ఫ్లైఓవర్ ను ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

పోటీ పడుతోందని న్యూయార్క్, టోక్యో నగరాలతో సమానంగా హైదరాబాద్ ను నడిపిస్తామని అన్నారు. హైదరాబాద్ లో అద్భుతమైన మౌలిక సదుపాయాలను కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు సీఎం రేవంత్. రూ.7 వేల కోట్లతో హైదరాబాద్ అభివృద్ధికి పాటుపడుతున్న సహచరులకు అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. హైదరాబాద్ కు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందని అన్నారు. ప్రపంచవ్యాప్త సాంకేతిక అభివృద్ధిలో హైదరాబాదీల పాత్ర ఉందని దేశానికి కంప్యూటర్ ను రాజీవ్ గాంధీ పరిచయం చేశారని అన్నారు సీఎం రేవంత్. ఔటర్ రింగురోడ్డు, ఫార్మా కంపెనీలు కాంగ్రెస్ హయాంలోనే హైదరాబాద్ కు వచ్చాయని అన్నారు. నగరంలో పేదల కోసం పీజేఆర్ పోరాడారని అన్నారు. హైదరాబాద్ లో తాగునీటి సమస్యను తీర్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు సీఎం రేవంత్.

## టెట్ వాయిదావేయాలని అభ్యర్థుల డిమాండ్



తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 03 (తీన్మార్ న్యూస్): తెలంగాణ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టీజీ టెట్ 2024) దరఖాస్తు ప్రక్రియ ఇటీవల ముగిసిన సంగతి తెలిసిందే. మొత్తం 2,75,773 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇటీవల విడుదలైన యూజీసీ నెట్ నోటిఫికేషన్‌లో ఈ మేరకు పరీక్ష తేదీలను వెల్లడించింది. యూజీసీ నెట్ నోటిఫికేషన్ ప్రకారం డిసెంబర్ 11వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఇచ్చారు. ఈ పరీక్షలు జనవరి 1 నుంచి 19 వరకు నిర్వహిస్తామని యూజీసీ తన ప్రకటనలో వెల్లడించింది. దీంతో అటు టెట్ ఇటు యూజీసీ నెట్ రెండు పరీక్షలు ఒకే తేదీల్లో జరగనున్నాయి. దీంతో టెట్‌ను వాయిదావేయాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. ఇక ఇప్పటికే గ్రూప్ 2 పరీక్షకు కూడా ఇదే విధమైన సమస్య ఎదురైంది. రైల్వే శాఖ నిర్వహించే ఆర్ఆర్‌బీ పరీక్ష కూడా గ్రూప్ 2 పరీక్ష జరిగే రోజునే వచ్చింది. షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించనున్నారు. మొత్తం 4 పేపర్లకు ఈ పరీక్షలు జరగనున్నాయి. మరోవైపు ఆర్ఆర్‌బీ పరీక్ష డిసెంబర్ 16న జరగనుంది. దీంతో ఒక పరీక్ష రాయాలంటే మరో పరీక్షను వదులుకోవల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో అభ్యర్థులు గ్రూప్ 2ను వాయిదా వేయాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. దీనిపై రేవంత్ సర్కార్ ఏ విధంగా స్పందిస్తుందో వేచి చూడాలి.

## కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధికి కసరత్తు

మొదటి పేజీ తరువాయి

కసరత్తు చేస్తున్నారు.




**సమూల మార్పులకు డీపీఆర్ తయారీ**

కాకతీయ యూనివర్సిటీ ఇంతకాలం వివిధ అక్రమాలు, వివాదాలకు అడ్డాగా కొనసాగింది. వర్సిటీకి సరిపడా నిధులు మంజూరు కాకపోవడం, టీచింగ్, నాన్‌టీచింగ్ స్టాఫ్‌పోస్టులు భర్తీకి నోచుకోకపోవడం, కొత్త కోర్సులు తీసుకురాకపోవడం, వర్సిటీ భూముల ఆక్రమణలు, పీహెచ్ డీ సీట్ల అక్రమాలు, హాస్టల్ ఇబ్బందులతో విద్యార్థుల ఆందోళనలు, చివరకు కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపులకు కూడా కమీషన్లు ఇలా నానారకాల సమస్యలతో కేయూ సతమతమైంది. విద్యార్థులు కూడా కేయూ పేరు చెబితేనే జంకే పరిస్థితి ఏర్పడింది. గత ప్రభుత్వ హయాంలో వర్సిటీ తీరు తీవ్ర విమర్శల పాలవగా, పీహెచ్‌డీ అక్రమాల నేపథ్యంలో విద్యార్థులు చేపట్టిన నిరసన దీక్షకు అప్పటి టీపీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వర్సిటీని ప్రక్షాళన చేస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు తాజాగా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో నవంబర్ 30న ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, ఎంపీ కడియం కావ్య, ఇతర నేతలు వర్సిటీని విజిట్‌చేశారు. ఆఫీసర్లతో సమావేశమై వర్సిటీ డెవలప్‌మెంట్‌కు అవసరమైన ప్రతిపాదనలతో డీపీఆర్ రెడీ చేయాల్సిందిగా ఆదేశాలిచ్చారు. దీంతో కొద్దిరోజుల్లోనే వర్సిటీ రూపురేఖలు సమూలంగా మారడంతోపాటు స్టాఫ్ కొరత, ఇతర అన్ని సమస్యలకు పరిష్కారం లభించే అవకాశం కనిపిస్తోంది.

**ఐదేండ్ల ప్రణాళిక, 16 మంది ప్రొఫెసర్లతో కమిటీ**

సీఎం ఆదేశాలతో కేయూ ప్రక్షాళనకు డీపీఆర్ రెడీ చేయడానికి వర్సిటీకి చెందిన 16 మంది ప్రొఫెసర్లతో ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేశారు. కాలేజ్‌డెవలప్‌మెంట్‌కౌన్సిల్‌డీన్ ప్రొఫెసర్ వి.రామచంద్రం ఈ కమిటీకి చైర్మన్ గా వ్యవహరిస్తుండగా, యూజీసీ కోఆర్డినేటింగ్‌ఆఫీసర్ మల్లికార్జున రెడ్డి కన్వీనర్‌గా కొనసాగుతున్నారు. వీరిద్దరితోపాటు వివిధ డిపార్ట్ మెంట్లకు చెందిన 14 మంది ప్రొఫెసర్లతో ఈ కమిటీని ఏర్పాటు చేశారు. వీళ్లంతా కలిసి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఐదేళ్ల ప్రణాళికగా వివిధ అంశాలపై కసరత్తు చేస్తున్నారు. వర్సిటీ సమస్యలు, కొత్త కోర్సులు, కావాల్సిన నిధులు, భూ ఆక్రమణలు, హాస్టల్‌ప్రాబ్లమ్స్, ఇతర సమస్యలు, కొత్త పనులకు అవసరమైన ప్రతిపాదనలపై కమిటీ సభ్యులు ప్రణాళికలు రచిస్తున్నారు. కేయూకు నేషనల్ ర్యాంకింగ్స్, మౌలిక వసతుల కల్పన, రీసెర్చ్‌యాక్టివిటీ పెంచడం, స్కిల్‌సెంటర్ల ఏర్పాటు, విద్యార్థులకు క్వాలిటీ టీచింగ్ అందించేందుకు అవసరమైన అన్ని రకాల ప్రతిపాదనలు రెడీ చేస్తున్నారు. ఈ నెల 23న మరోసారి కమిటీ సభ్యులతో ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు సమావేశం కానున్నారు. కమిటీ రెడీ చేసిన డీపీఆర్‌పై మార్పులు, చేర్పులు చేయనున్నారు.

## దివ్యాంగుల పెన్షన్లు పెంచుతాం

### కేంద్రం “పెన్షన్” పెంచాలని మంత్రి సీతక్క డిమాండ్




తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 03 (తీన్మార్ న్యూస్): త్వరలో దివ్యాంగుల పెన్షన్లు పెంచుతాం అని కేంద్ర ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్ పెంచాలని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం పెన్షన్ల వాటాను పెంచాలన్నారు. యూపీఏ ప్రభుత్వం ఇచ్చిన పెన్షన్లనే మోడీ ప్రభుత్వం కొనసాగిస్తుందన్నారు. ప్రధాని మోడీ దగ్గరగా ఉన్న ఎంపీలు, మద్దతుగా ఉండే నాయకులు కేంద్ర ప్రభుత్వం పింఛన్లు పెంచేలాగా చొరవ తీసుకోవాలన్నారు. మంగళవారం రవీంద్రభారతిలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి సీతక్క మాట్లాడుతూ మనలో ఉన్న లోపాలను చూసి బాధపడొద్దు. బాధను వదిలేసి ముందడుగు వేయాలి. మీ ప్రతిభ చూస్తే మీరు సకలాంగులకు తక్కువేమీ కాదు. చిన్న లోపాన్ని చూసుకుని మానసికంగా కుంగి పోవద్దు కాళ్లు చేతులు లేకున్నా నేడు మీ ప్రతిభను బయటికి తీసుకొచ్చారన్నారు. అన్ని బాగుండాలి అని కోరుకునే అవకాశం మనకు లేదు. కొందరు దివ్యాంగులుగా పుడతారు, మధ్యలో ప్రమాదాల్లో దివ్యాంగులుగా మారుతారు. అవయవ లోపాలను మన తప్పులుగా భావించి ఆత్మ నూన్యత భావానికి గురికావద్దు పేర్కొన్నారు. ఎంతోమంది ఐఏఎస్ లయ్యారు. తమ మేధస్సుతో ప్రపంచాన్ని మార్చారని తెలిపారు. హెలెన్ కెల్లర్ మనకు ఆదర్శవంతంగా ఉన్నారని పేర్కొన్నారు. దివ్యాంగుల సంక్షేమ హాస్టల్లో చదువుకొని 87 మంది ప్రభుత్వ ఉద్యోగాల్లో సెలెక్ట్ అవ్వడం గొప్ప విషయం అన్నారు. వారి జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని ముందడుగు వేయాలని సూచించారు. గత ప్రభుత్వం కేవలం కోటి రూపాయలు మాత్రమే దివ్యాంగుల సంక్షేమం కోసం కేటాయించిందని తెలంగాణ ప్రజా ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం రూ. 50 కోట్ల రూపాయలను కేటాయించిందని వెల్లడించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అన్నారు. రైతు రుణమాఫీ వంటి వాటి కోసం రూ.21 వేల కోట్లు కేటాయించాం రైతు పంట పండియకపోతే అందరూ ఉపవాసం ఉండాల్సి వస్తుంది. అందుకే రైతును ప్రోత్సహించేందుకు రూ. 21వేల కోట్ల నిధులు వెచ్చించాం అని అందుకే పెన్షన్ పెంపులో కాస్త ఆలస్యం అవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు పింఛన్లు పెంచినా కేంద్ర ప్రభుత్వం పెంచట్లేదు. మీ హాక్కుల కోసం ప్రశ్నించండి. కానీ ముత్తినేని వీరయ్యకు గాజుల చీరలు పంపడమేంటి చీరలు గాజులు వేసుకున్న మహిళలంటే అంత చులకన భావమా మహిళల వేషధారణతో కించపరచడం తగదని హెచ్చరించారు. ఈ ప్రభుత్వం దివ్యాంగుల కష్టాలు తెలిసిన ప్రభుత్వం మీ స్వయం ఉపాధి కోసం స్కూటర్లు ఇస్తాం మీరు ఈర్ష ద్వేషాలు పెంచుకోవద్దు మనమంతా ఒకే కుటుంబ సభ్యులం మనల్ని మనం గౌరవించుకోవాలి. ఒకరికొకరు తోడుగా ఉండి సహకరించుకోవాలి ఒకరికొకరు చేయుతగా ఉండాలని సూచించారు. ఈనెల 7న ముఖ్యమంత్రి ట్రాఫిక్ విభాగంలో ట్రాన్స్ జెండర్లకు నియామక పత్రాలను అందజేస్తారని తెలిపారు.

## హైడ్రాకు భారీ నిధుల కేటాయింపు

హైదరాబాద్, డిసెంబర్ 03 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ నగరంలోని చెరువులు, కుంటలు, పార్కుల సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రాకు తెలంగాణ ప్రభుత్వం భారీ నిధులు కేటాయించింది. మంగళవారం, హైడ్రా కార్యాలయ నిర్వహణకు, వాహనాల కొనుగోలుకు రూ.50 కోట్ల నిధులు విడుదల చేస్తూ పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. హైడ్రా ఆవిర్భావం తరువాత జీహెచ్‌ఎంసీ పరిధిలోని పలు చెరువులు, కుంటలు ఆక్రమణల నుండి విముక్తి పొందాయి. అక్రమ నిర్మాణాలను కూల్చివేసి నగరంలోని పర్యావరణాన్ని కాపాడేందుకు ఈ సంస్థ నిరంతర శ్రమ చేస్తోంది. ప్రత్యేక బిల్లు, విస్తృత అధికారాలు హైడ్రాకు మరింత శక్తివంతమైన అధికారాలు ఇవ్వడం కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని ప్రవేశపెట్టింది. ఈ బిల్లు ద్వారా హైడ్రా అనేక విస్తృత అధికారాలను పొందుతూ, చెరువుల రక్షణలో కీలక పాత్ర పోషించనుంది. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను అధునాతన సాంకేతిక పద్ధతులు, వాహనాల కొనుగోలు, కార్యాలయ నిర్వహణకు ఉపయోగించనున్నారు. ఈ నిధులు హైడ్రా పనితీరుకు మరింత బలం చేకూరుస్తాయి. ఈ చొరవతో చెరువుల సంరక్షణ, పర్యావరణ రక్షణలో హైదరాబాద్ నగరం దేశానికే ఆదర్శంగా నిలిచే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఇంటి అనుమతులు ఇక సులభతరం

హైదరాబాద్, డిసెంబర్ 03 (తీన్మార్ న్యూస్): ఇంటి అనుమతులు సులభంగా ఇచ్చేందుకు వీలుగా బిల్డ్ నౌ అనే యాప్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తేనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీతో ఐఐటీ విద్యార్థులు రూపొందించిన ఈ యాప్‌ను మంగళవారం ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. ఈ యాప్ ద్వారా ఒక బిల్డింగ్‌లో, కమర్షియల్ కాంప్లెక్స్‌లో బ్లాక్‌లు, హాల్, కిచెన్, బెడ్ రూమ్ వీటిని 3డీలో చూసే అవకాశం ఉంటుంది. ఈ యాప్ కోసం అపార్ట్‌మెంట్ల దగ్గర కియాస్క్‌లను ఏర్పాటు చేయనున్నారు. దాని ఆధారంగా విస్తీర్ణం ఎంత ఉందనేది తెలుస్తుంది. వినియోగదారులు మోసపోకుండా ఉండేందుకే ఈ యాప్‌ను డెవలప్ చేశామని మంత్రి చెప్పారు.
రెరా వెబ్‌సైట్‌తో ఈ సిస్టమ్‌ను లింక్ చేస్తామని చెప్పారు. ఈ యాప్‌పై ఆర్కిటెక్‌లు, అపార్ట్‌మెంట్ అసోసియేషన్‌లు, ప్రభుత్వ అధికారులకు రాబోయే రెండు నెలల పాటు ట్రైనింగ్ ఇస్తామని మంత్రి చెప్పారు. దీనిని ఫిబ్రవరి 1 నుంచి అందరికీ అందుబాటులోకి తెస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో దాదాపు 60% జనాభా పట్టణ, నగర ప్రాంతాల్లో ఉంటున్నందున ఈ శాఖ ప్రాధాన్యతపై దృష్టి పెట్టి స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో వ్యాపారాలకు అనువైన వాతావరణం కల్పిస్తున్నామని, గత ప్రభుత్వం తీసుకొచ్చిన అభివృద్ధి విధానాలను కొనసాగిస్తున్నామని చెప్పారు.

**రియల్ ఎస్టేట్‌లో హైదరాబాద్ టాప్**

రియల్ ఎస్టేట్ రంగంలో హైదరాబాద్ మొదటి స్థానంలో ఉందని రిపోర్టులు చెబుతున్నాయని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. హైదరాబాద్ ప్రజలే గృహ రుణాలు అధికంగా తీసుకుంటున్నారని వెల్లడించారు. ఇక్కడ సాఫ్ట్‌వేర్ కంపెనీలు పెరుగుతున్నాయని అన్నారు. 250 కోట్ల ఎక్కువ నెట్ వర్త్ ఉన్న వాళ్ళు హైదరాబాద్ 467 మంది ఉన్నారు ఇది బెంగళూరు కంటే ఎక్కువని చెప్పారు. ఇక్కడే ఎక్కువ మంది హెూం లోన్స్ తీసుకుంటున్నారని అన్నారు. హైదరాబాద్ లో 9.5 లక్షల మంది కి పైగా ఐటీ ఉద్యోగులు పనిచేస్తున్నారని చెప్పారు. 2024 లో ప్రపంచంలో లో టాప్ 5 సిటీ లో హైదరాబాద్ ఉందని రిపోర్ట్ ఇచ్చాయని వివరించారు.

## విద్యార్థుల ఆత్మహత్యలపై మంత్రి వెంకటరెడ్డి ఆవేదన

మొదటి పేజీ తరువాయి

వ్యవధిలో ముగ్గురు విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవడం తనని తీవ్రంగా కలచి వేసిందని కోమటిరెడ్డి భావోద్వేగానికి లోనయ్యారు. ఏదైనా సమస్య ఉంటే, అత్యవసరవేళ తనని సంప్రదించమని ఫోన్ నంబర్, ఈ మెయిల్ ఐడీ ఇచ్చారు. 86880-07954 ఆఫీసు నంబరుకు గాని, minister.randbc@gmail.com ద్వారా గాని తనకి తెలపమని విద్యార్థులకు సూచించారు.

## రూ.5827 కోట్లతో “జిహెచ్ఎంసి” అభివృద్ధి పనుల ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

అనుమతులు మంజూరయ్యాయి. రహదారులు, జంక్షన్ల సుందరీకరణకు రూ150 కోట్ల పనులకు శంకుస్థాపన, సిటీలో వరదనీరు నిలవకుండా వర్షపు నీటి సంరక్షణ, వరద నీటిని నియంత్రించే పనులకు రూ17 కోట్ల అంచనాలతో చేపట్టే పనులను ప్రారంభించారు సీఎం రేవంత్. అంతేకాకుండా హైదరాబాద్ జల మండలి (హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు) అధ్వర్యంలో నిర్మించిన మురుగు నీటిని శుద్ధి చేసే ప్లాంట్లు (సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లు) ప్రారంభించిన. రూ.669 కోట్ల అంచనాలతో వీటిని చేపట్టింది ప్రభుత్వం. తాగునీటి సరఫరాకు అవుటర్ రింగ్ రోడ్డు చుట్టూ వివిధ ప్రాంతాల్లో రూ.45 కోట్లతో చేపట్టిన 19 రిజర్వాయర్లను ప్రారంభించారు సీఎం. వీటితో పాటు హైదరాబాద్ రోడ్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్ఆర్‌డీసిఎల్) అధ్వర్యంలో గ్రేటర్ సిటీలో రూ.1500 కోట్లతో రోడ్లను అభివృద్ధి చేసే ప్యాకేజీతో పాటు గతంలో పెండింగ్లో ఉన్న పనులకు శంకుస్థాపన చేశారు. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనుసంధానంతో కొత్త ఆన్లైన్ బిల్డింగ్ అప్రూవల్, లేఅవుట్ అప్రూవల్ సాఫ్ట్ వేర్‌ను సీఎం లాంఛనంగా ప్రారంభించారు. ఈ విధానం 2025 ఫిబ్రవరి నుంచి అమల్లోకి రానుంది.

## డిసెంబర్ 7న ఆటో డ్రైవర్ల బంద్

మొదటి పేజీ తరువాయి

జేఏసీ కన్వీనర్ వెంకటేశం హిమాయత్ నగర్ ఏఐటీయూసీ భవన్‌లో వెల్లడించారు. ఆటో డ్రైవర్లకు దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలు పరిష్కారం కాకపోవడం వల్లే రాష్ట్ర వ్యాప్తంగా ఆటో, క్యాబ్‌ల బంద్‌కు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఆందోళనలో భాగంగా సీపీఐ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలవడం జరిగిందని వివరించారు. ఆటో డ్రైవర్ల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈనెల 6న ఆటో సంఘాల జేఏసీ నాయకులతో చర్చలు జరుపుతామని మంత్రి హామీ ఇచ్చారని పేర్కొన్నారు. 6న మంత్రి నుంచి స్పష్టమైన హామీ వస్తేనే బంద్ విరమిస్తామని.. లేకపోతే తమ ఆందోళన ఉధృతం చేస్తామని వెంకటేశం హెచ్చరించారు.

## బ్యాంకింగ్ చట్టాల బిల్లుకు లోక్ సభ ఆమోదం

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 03 (తీన్మార్ న్యూస్): లోక్‌సభ బ్యాంకింగ్ చట్టాల (సవరణ) బిల్లు, 2024ను ఆమోదించింది. ఈ బిల్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టం, 1934, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టం, 1955, బ్యాంకింగ్ కంపెనీలు (స్వాధీనం)ను సవరించాలని కోరుతోంది. మరియు అండర్‌టేకింగ్‌ల బదిలీ) చట్టం, 1970 మరియు బ్యాంకింగ్ కంపెనీలు (సముపార్జన మరియు అండర్‌టేకింగ్‌ల బదిలీ) చట్టం, 1980. ప్రతి బ్యాంకు ఖాతాకు నామినీల ఎంపికను ప్రస్తుతమున్న దాని నుండి నలుగురికి పెంచాలని కూడా బిల్లు కోరింది. డైరెక్టర్‌షిప్‌ల కోసం గణనీయమైన వడ్డీని పునర్నిర్వచించాలని కూడా బిల్లు ప్రతిపాదిస్తుంది, ఇది ప్రస్తుత పరిమితి ఐదు లక్షల రూపాయలకు బదులుగా రెండు కోట్ల రూపాయలకు పెరుగుతుంది. బిల్లును సమర్పిస్తూ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, ప్రతిపాదిత సవరణ కస్టమర్ సౌలభ్యాన్ని పెంపొందించడమే కాకుండా బ్యాంకింగ్ రంగంలో పాలనను బలోపేతం చేస్తుందని అన్నారు.

## విద్యుత్, యాంత్రిక విభాగం సెలక్షన్ జాబితా విడుదల




హైదరాబాద్, డిసెంబర్ 03 (తీన్మార్ న్యూస్): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 2022 సంవత్సరంలో అసిస్టెంట్ ఇంజనీర్, మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్, టెక్నికల్ ఆఫీసర్, జూనియర్ టెక్నికల్ ఆఫీసర్, డ్రిల్లింగ్ సూపర్వైజర్ వంటి పోస్టుల నియామకానికి వివిధ ఇంజనీరింగ్ శాఖల్లో ప్రకటన విడుదల చేసింది. అయితే విద్యుత్ శాఖలో 13,820 మంది, యాంత్రిక శాఖలో 11,198 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. అసిస్టెంట్ ఇంజనీర్ (విద్యుత్) పోస్టుల కోసం 2023 అక్టోబర్ 20న ఉదయం, మధ్యాహ్నం సెషన్లలో రాత పరీక్షలు నిర్వహించబడగా, అసిస్టెంట్ ఇంజనీర్ (యాంత్రిక) పోస్టుల పరీక్షలు 2023 అక్టోబర్ 26న నిర్వహించారు. అయితే చర్యల్లో భాగంగా, షార్ట్‌లిస్ట్ అయిన అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన విద్యుత్ శాఖ కోసం గత నెల 22 నుంచి 28వరకు, యాంత్రిక శాఖ కోసం 23 , 24 , 28 తేదీల్లో సర్టిఫికెట్ వేరిఫికేషన్ చేశారు అధికారులు. అయితే సర్టిఫికెట్ వెరిఫికేషన్, ఇతర సంబంధిత ధృవీకరణ ప్రక్రియ పూర్తి చేసిన తరువాత కమిషన్ 50 మంది విద్యుత్ విభాగం అభ్యర్థులు, 97 మంది యాంత్రిక విభాగం అభ్యర్థులకు ప్రొవిజనల్ సెలెక్షన్ జాబితాను ప్రకటించింది. వివరాలకు అభ్యర్థులు కమిషన్ అధికారిక వెబ్‌సైట్ (https://www.fhpsc.gov.in) ను సందర్శించండి.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## 2025 యుగాంతానికి ఎంట్రీ పాయింటా

రాబోయేదంతా వినాశనమేనా..? మనుషులంతా నశించి పోతారా..? భూమి మనుగడ ఇక కష్టమైనా..? ఇప్పటి వరకూ ఊహిస్తున్న డూమ్స్ డేకు రోజులు దగ్గర పడ్డాయా..? మరో నెల రోజుల్లో కళ్లముందుకొస్తున్న కొత్త సంవత్సరమే మన అంతానికి ఎంట్రీ పాయింటా..? ప్రపంచమంతా నమ్ముతున్న ఓ జోస్యాన్ని వింటుంటే ఈ భయాలన్నీ నిజమేనని నమ్మాల్సి వస్తుంది. రాబోయే విలయం గురించి ప్రపంచ ప్రఖ్యాత భవిష్యవాణి బాబా వంగా షాకింగ్ జోస్యం చెప్పింది. ఆమె చెప్పిన మాటలు తేలికగా కొట్టి పారేయలేం. ఎందుకంటే, 50 ఏళ్ల క్రితమే భవిష్యత్తును ఊహించిన బాబా వంగ చెప్పిన చాలా విషయాలు ఇప్పటికే నిజమై కనిపించాయి. రాబోయే కాలం గురించి ఆమె చెప్పిన మాటలు ఇప్పుడు ప్రపంచాన్ని కలవరానికి గురిచేస్తోంది. 2025 ఘోర కలిని చూపిస్తుందనే కంగారు పుడుతోంది. ప్రస్తుతం పెద్దగా కనిపించని కమ్యూనిజం భవిష్యత్తులో ప్రపంచాన్ని ఏలుతుందనే జోస్యం నుండి యూరప్‌లో యుద్ధాలు.. తెల్లవాళ్లకు ముస్లీం రాజుగా మారడం.. భూమి బద్దలై పోవడం వంటి భారీ షాక్ ఇచ్చే అంశాలు ఆమె ప్రిడిక్షన్‌లో ఉన్నాయి. 2025లో యూరప్‌లో భయంకరైన యుద్ధం జరుగుతుందనీ.. ఇది చాలా విధ్వంసానికి కారణం అవుతుందనీ.. ప్రపంచ నాశనానికి ఇదే మొదలని బాబా వంగా జోస్యం చెప్పారు.బాబా వంగ బతికున్న కాలంలో ఓ ఇంటర్వ్యూలో రష్యా అధ్యక్షుడు పుతిన్ గురించి చెప్పింది. అలాగే, కమ్యూనిజం ప్రపంచాన్ని ఏలుతుందని అంచానా వేసింది. దీన్ని బట్టి, పుతిన్ నాయకత్వంలో కమ్యూనిజం ప్రపంచ ఆధిపత్య శక్తిగా అవతరిస్తుందని తెలుస్తుంది. ఆమె జోస్యం ప్రకారం, 2043 కల్లా ప్రపంచమంతా కమ్యూనిజం చేతుల్లోకి వెళ్తుంది. ఇది 2025లోనే ప్రారంభం అవుతుంది. దీనికి 2025లో జరిగే అత్యంత భయంకరమైన యుద్ధం కారణం అవుతుందని కూడా బాబా వంగా అంచనా వేసింది. 2025లో యూరప్‌లో ఘోరమైన యుద్ధం జరుగుతుందనీ.. ఇది ప్రపంచ యుద్ధానికి దారి తీస్తుందనీ? భారీ స్థాయిలో ధన, ప్రాణ నష్టం వాటిల్లుతుందని ఆమె ఊహించింది. ఈ జోస్యంలో నిజం ఎంతనేది అటుంచితే? ప్రస్తుత పరిస్థితులను బట్టి.. కమ్యూనిస్ట్ దేశాలైన రష్యా, చైనాలకు అమెరికాకు మధ్య ఆధిపత్య పోరు పీక్స్‌లో ఉంది. ఇటీవల పుతిన్ చేస్తున్న ప్రకటనలు చూస్తుంటే.. పాశ్చాత్య దేశాలు ఉక్రెయిన్‌కు ఇచ్చిన ఆయుధాలు రష్యా లోపల ప్రయోగిస్తే అది భయానక యుద్ధానికి దారి తీస్తుందనే సూచనలు ఉన్నాయ్. దానికి నాటో దేశాలు, అమెరికా, యూరప్ కంట్రీలు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని కూడా పుతిన్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. తాజాగా, ఓ16 మాజీ చీఫ్ రిచర్డ్ డీర్లవ్ కూడా దీనిపై యూకే పీఎంకు సూచనలు చేశారు. పుతిన్ యూకేపై యుద్ధానికి దిగుతారని హెచ్చరించారు.ఇక, ఐరోపాలో యుద్ధం గురించి బాబా వంగ అంచనాతో పాటు, 2043 నాటికి యూరప్ ముస్లింల పాలనలోకి వస్తుందని.. 2076 నాటికి ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిజం తిరిగి వస్తుందని అంచనా వేశారు. అంటే, కమ్యూనిస్ట్ కంట్రీలుగా ఉన్న రష్యా, చైనాలు ప్రపంచాన్ని ఏలతాయనే అనుమానాలకు ఇది బలం చేకూరుస్తుంది. బాబా వంగ, 2025లో ఐరోపాలో క్రూరమైన యుద్ధాలు జరుగుతాయని హెచ్చరించింది. ఇదే విషయాన్ని, నోస్ట్రడమస్‌గా పాపులర్ అయిన, 16వ శతాబ్దానికి చెందిన మిచెల్ డి నోస్ట్రెడామ్ కూడా చెప్పాడు. ఐరోపా భూభాగాలు క్రూరమైన యుద్ధాల్లో పాల్గొంటాయని హెచ్చరించాడు.భారీ విధ్వంసం, భారీ ప్రాణ, ఆస్తి నష్టాన్ని కలిగిస్తుందని అంచనా వేశాడు. అయితే, పుతిన్ ప్రారంభించిన ఉక్రెయిన్ యుద్ధం ఈ అంచనాలను నిజం చేస్తున్నట్లు కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. ఇక, నోస్ట్రడమస్ చెప్పిన విషయాల్లో.. "పురాతన ప్లేగు శత్రువుల కంటే ఘోరంగా నష్టాన్ని కలిగిస్తుందని" కూడా చెప్పాడు. ఇది బ్రెజిల్‌లో అగ్రిపర్వతాల బూడిద, భారీ వరదలతో సహా ఇతర విపత్తులను సూచిస్తుంది. అలాగే, 2043 నాటికి యూరప్ ముస్లీంల వశం అవుతుందనే ఊహకు, బలం చేకూరుస్తూ.. మిడిల్ ఈస్ట్ యుద్ధంలో భాగంగా ఇరాన్‌తో పాటు కొన్ని ఇస్లామిక్ దేశాలు యూరప్‌కు వార్నింగ్ ఇస్తూనే ఉన్నాయి.ఫ్రెంచ్ ఆధ్యాత్మికవేత్త నోస్ట్రడామస్ కన్నా ఎక్కువ కచ్చితంగా ప్రపంచ భవిష్యత్ పరిణామాలు అంచనా వేసింది బల్గేరియాకు చెందిన బాబా వంగ.. 1996లో తన 85వ ఏట చనిపోయిన బాబా వంగ.. ఇప్పుడు జరుగుతున్న చాలా పరిణామాలు ఆమె బతికున్నప్పుడే అంచనా వేసింది. చిన్నప్పుడు వచ్చిన ఓ భయంకర పెనుతుపానులో కళ్లు పోగొట్టుకున్న బాబా వంగ, దూరదృష్టితో భవిష్యత్ పరిణామాలు చూసిందనీ.. ఆమె చెప్పినవి చెప్పినట్లు కచ్చితంగా జరుగుతున్నాయని చాలా మంది నమ్ముతారు.దానికి తగ్గట్లే, ఆమె చెప్పిన వాటిలో దాదాపు 85 శాతం నిజంగా జరగడమే ఇప్పుడు అందర్నీ ఆందోళనకు గురిచేస్తుంది.రెండు లోహ విహంగాలు అమెరికాను తీవ్రంగా దెబ్బతీస్తాయని, వేలాది మంది అమాయక ప్రజలు మరణిస్తారని బాబా వాంగ 1989లో చెప్పిన తర్వాత.. 2001, సెప్టెంబరు 11న అమెరికా ట్విన్ టవర్స్‌పై జరిగిన దాడి దానికి నిదర్శనంగా నిలిచింది. అలాగే 1950లో సముద్రపు అలలు భూభాగాన్ని కబళించివేస్తాయని చెప్పడం.. 2004, డిసెంబరు 26వ తేదీన ఇండోనేషియా, సుమిత్ర దీవులను సునామీ కుదిపేయడాన్ని ప్రపంచంలో అంతా చూశారు.ఇక, భూమిపై వచ్చే పెను వాతావరణ మార్పుల గురించి కూడా బాబా వంగ 60 ఏళ్ల క్రితమే ఊహించారు. ధ్రువ ప్రాంతాల్లో మంచుకొండలు కరిగిపోతాయని, ఫలితంగా సముద్ర మట్టాలు పెరిగిపోతాయని, వేడి ప్రాంతాలు చల్లగాను, చల్లటి ప్రాంతాలు వేడిగాను మారిపోతాయని, అగ్ని పర్వతాలు బుసలకొడతాయని చెప్పింది. దానికి తగ్గట్లే ప్రస్తుతం క్లైమెట్ ఛేంజ్, మనిషి మనుగడకే ప్రమాదాన్ని తెచ్చే స్థాయిలో పెరిగింది.ఎల్ నినో, లా నినోలు గతి తప్పాయి. సముద్ర వ్యవస్థల్లో పెను మార్పులు సంభవిస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా మంచుకొండలు కరిగి అకాల వర్షాలు, వరదలకు కారణం అవుతున్నాయి. భయంకరమైన ఎండ భూమిని కాల్చేస్తుంది. చలి తీవ్రత నానాటికీ పెరుగుతోంది. ఈ ఏడాది వచ్చిన భీకర వరదలు, వర్షాలు రికార్డు స్థాయిలో నష్టాన్ని మిగిల్చాయి. ఈ సంవత్సరం నమోదైన వేడి ఇది వరకూ ఎప్పుడూ చూడని విధంగా పాశ్చాత్య దేశాలను మాడ్చేసింది. ఇవన్నీ బాబా వంగ చెప్పినట్లే జరిగాయని కాదు గానీ, ఇలా జరుగుతుందని ఆమె ఊహించడమే ఇందులో అర్థం చేసుకోవాల్సిన అంశం.

## ధమ్ముంటే గురుకుల, ప్రభుత్వ విద్యాలయాల్లోకి వెళ్లండి

**శిగ వెంకటేష్ గౌడ్**



నేరేడుచర్ల, డిసెంబర్ 03 (తీన్మార్ న్యూస్): స్థానిక నేరేడుచర్ల పట్టణం పరిధిలోని రామాపురం బి సి గురుకుల నీ సందర్శించిన పిదప బిఆర్ యస్ వి రాష్ట్ర కార్యదర్శి శిగ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ గురుకుల బాట లో భాగంగా బి అర్ యస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.అర్ ఆదేశాల మేరకు అన్ని గురుకులాలను సందర్శించాలి లోటు పాట్లను ఎత్తి చూపాలి అని ఇచ్చిన పిలుపు మేరకు బీసీ గురుకులన్ని సందర్శించిన పిదప మాట్లాడుతూ,రేవంత్ రెడ్డి స్కూళ్లకు తాళాలు వేసుకుంటెనో పోలీసులతో మమ్ముల అరెస్టు చేయిస్తేనో మా గురుకుల బాట ఆగుతదనుకుంటే మీ అంత మూరు?లు ఇంకొకరుండరు అని మీరు ఎందుకు నిజాలను దాచిపెట్టాలని అనుకుంటున్నారో ప్రజలకు చెప్పండి మీరు చెప్పకపోతే వాటిని చెప్పాల్సిన బాధ్యత మా పిల్లలకోసం మా బి ఆర్ యస్ పార్టీ పై ఉంది అని మీ బంగళాలో బతికే నలుగురి కోసం నలభై మంది పనిచేయొచ్చు కానీ మా పేద పిల్లలు చదువుకునే హయత్ నగర్ ప్రతిభా పాఠశాలలో 600 మంది విద్యార్థుల స్కూల్ ను శుభ్రం చేయడానికి కేవలం ఒకటే ఒక వృద్ధ మహిళ ను ఎట్ల పెడుతరు అదీ ఆమెకు టైం కు జీతాలు ఇవ్వకుండా,రాష్ట్రంలో అత్యంత ప్రతిభావంతులైన పేద పిల్లలను ఎంట్రన్స్ ద్వారా సెలక్టు చేసి వాళ్లకు అవసరమైన ఉపాధ్యాయులను ఇవ్వకపోతే వాళ్ల భవిష్యత్ కు భరోసా ఎవ్వరు బ్లాక్ అయి అత్యంత దుర్గంధం వెదజల్లుతున్న టాయిలెట్లు ఉంటే విద్యార్థులు కాలకృత్యాలు ఎట్ల తీర్చుకుంటరు విధిలేక రోజూ బహిరంగ మల విసర్జనకు చీకట్లో ఈ పేద బిడ్డలు భయంభయంగా పోతున్నారు అడవుల్లో వాళ్లకు ఏమైనా పాములు తేళ్లు కరిస్తే వాళ్ల ప్రాణాలకు మీరు గ్యారంటీ ఇవ్వగలరా కుళ్లి పోయిన కూరగాయలతో పిల్లలకు వంటలెట్ల చేస్తరు మీ ఇంట్లో అట్లనే తింటారా యూనిఫాంలు, దుప్పట్లు, బెడ్ల, బూట్లు లేకుండా రోజూ అడవుల్లో ఈగలు దోమల మధ్య చదవడానికి ఈ పిల్లలు ఏమైనా పశువులా రేవంత్ రెడ్డి నీకు ధమ్ముంటే బంగళా నుండి బయటికొచ్చి గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ విద్యాలయాల్లోకి వెళ్లండి అని దుయ్య బట్టరు. ఈ కార్యక్రమంలో బిఅర్ యస్ వి రాష్ట్ర నాయకులు రాపోలు నవీన్ కుమార్, జిల్లా డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు అరిబండి సురేష్ బాబు,మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీధర్,మాజీ మున్సిపాలిటీ చైర్మన్ జయబాబు, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు పట్టణ ప్రధాన కార్యదర్శి, చిత్తలూరు సైదులు,అనంతు శ్రీనివాస్ గౌడ్, ఇనపాల పిచ్చిరెడ్డి, జిలకర రామస్వామి, ఇంజమూరి రాజేష్, పల్లెపంగు నాగరాజు, సుందరయ్య, హుస్సేన్, నందిపాటి గురవయ్య, సత్యనారాయణ, వినాయక రావు, అరె సైదులు, బుడిగే సతీష, భరత్ గౌడ్, అశోక్ నాయక్, కత్తి అనిల్ కుమార్ పాల్గొన్నారు

## డిసెంబర్ 4న జిల్లాలో బస్సు డిపోల ముందు ధర్నా



నేరేడుచర్ల, డిసెంబర్ 03 (తీన్మార్ న్యూస్): సిపిఐ ఎంఎల్ మాస్ లైన్. హుజూర్నగర్ కోదాడ డివిజన్ కార్యదర్శి వాసపల్లయ్య. మాట్లాడుతూ కోదాడ డిపో దగ్గర అతి పెద్ద సంఖ్యలో సిపిఐ ఎంఎల్ కార్యకర్తలు పాల్గొని రాష్ట్రవ్యాప్తంగా మూడు వేల బస్సులు తగ్గించడం ప్రభుత్వం కుట్రపూరిత చర్య అదనపు బస్సులు పెంచాల్సిన సమయంలో తప్పించడం వలన బస్సులలో ఆందోళన గందరగోళం జరుగుతుంది. బస్టాండ్లలో ఆగక, ఆగిన ఎక్కలేక ప్రయాణికులు సతమతమవుతున్నారు. వెంటనే బస్సుల సంఖ్య పెంచి ఉచిత ప్రయాణం హక్కు తప్ప బిక్షం కాదని గుర్తించి ప్రయాణికులు తగిన సౌకర్యాలు కల్పించాలని కోరడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు నియోజకవర్గ అధ్యక్షురాలు చందన బోయిన లక్ష్మి, పిఓడబ్ల్యూ ఉపాధ్యక్షురాలు సయ్యద్ రేష్మ, నియోజకవర్గ మహిళా సభ్యురాలు సందే సత్తెమ్మ, నియోజకవర్గ సభ్యులు అంబటి బిక్షం, తాళ్లూరు రంగయ్య, దేవయ్య లక్ష్మయ్య ఆనంద్ దుర్గమ్మ మల్లేశ్వరి మాలాంబి, బుచ్చమ్మ, ఫాతిమా,శైలజ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు నాసా కిట్స్ పంపిణీ



నేరేడుచర్ల, డిసెంబర్ 03 (తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల కరికులంలో భాగంగా ప్రతి సంవత్సరం నిర్వహించే నాసా కాంటెస్ట్ 2024 -25 లో విద్యార్థులను భాగ్యస్వాములను చేస్తూ గ్రూపులుగా విభజించి అంతరిక్షంపై అవగాహన కల్పించే విధంగా విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారు పూర్తి చేసిన ప్రాజెక్టులను అమెరికాలో గల నాసా సంస్థకు పంపించడం జరుగుతుంది. దీనిలో భాగంగా నేరేడుచర్ల పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులకు నాసా కిట్స్ ముఖ్యఅతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ బ చ్చలకూరి ప్రకాశం మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థి స్థాయి నుంచి అంతరిక్షంపై అవగాహన కల్పించే విధంగా ఉన్న ఈ కార్యక్రమాన్ని అభినందించవలసిందిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్, శ్రీవిద్య డీజీఎం సుధాకర్ రావు,ఆర్ఐ సుజిత మేడం కోఆర్డినేటర్స్ నాగేందర్, నాగేశ్వరరావు పాఠశాల పిన్సిపాల్ దేవరశెట్టి సత్యనారాయణ డిన్ విజయ్ కృష్ణ మరియు ప్రాజెక్టు ఇన్చార్జ్ వీరస్వామి మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు

## ఆశా వర్కర్ల సర్వే పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి: సిఐటియు




గరిడేపల్లి, డిసెంబర్ 03 (తీన్మార్ న్యూస్): గరిడేపల్లి పిఎస్ డాక్టర్ కి సిఐటియు జిల్లా నాయకులు యస్. కె యాకూబ్ మాట్లాడుతూ ఆశా వర్కర్ల వివిధ సర్వేల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని 2023లో 21 లో మూడుసార్లు సర్వే చేసిన ఆల్బెండజోల్ టాబ్లెట్లు ప్రోగ్రాం అమౌంట్ కూడా రెండుసార్లు పెండింగ్లో ఉన్నాయని పల్స్ పోలియో 2024లో రెండు పేమెంట్లు పెండింగ్లో ఉన్నాయని పల్స్ పోలియో బిల్లు కూడా ఒక బిల్లు పెండింగ్లో ఉందని టీవీ సర్వే చేసిన బిల్లులు కూడా ఆరు నెలల పాటు కంటిన్యూగా ఆశ వర్కర్లు సర్వే చేస్తే వాటి బిల్లు కూడా ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు బిల్ పేపర్స్ జిరాక్సు కూడా వీరికి ఇచ్చే వీరికి ఇచ్చే 99 వందలు జీవితంలోనే జిరాక్సులు తీయవలసి వస్తుందని టీఏడీఏలు కూడా పెండింగ్ లోనే ఉన్నాయని నెలకు రెండుసార్లు పిహెచ్ మీటింగులకు వస్తే చార్జీలు కూడా ఇంతవరకు చెల్లించలేదని యాకూబ్ అన్నారు ఓ పక్క ప్రభుత్వ సర్కిల్ జారీ చేసి బిల్లులు మొత్తం శాంక్షన్ అయినట్టుగా చెప్తుంటే అధికారులు ఎందుకు చెల్లించడం లేదని యాకూబ్ అన్నారు వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించి ప్రభుత్వం ఎన్నికల ముందు కనీస వేతనం 26000 ఇస్తానని హామీ ఇచ్చిందని ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని ఈ కార్యక్రమంలో ఉమా లక్ష్మి కోటేశ్వరమ్మ అంజమ్మ ధనలక్ష్మి జయమ్మ సుధా భద్రమ్మ పాల్గొన్నారు

## దివ్యాంగులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**- ఎం ఈ ఓ ఇంజమురి కాటయ్య**



పాలకవీడు, డిసెంబర్ 03 (తీన్మార్ న్యూస్): మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పాలకీడు ఎంఈఓ ఇంజమూరి కాటయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కమలాకర్, ఎంపీడీవో లక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా మంగళవారం ఎంఈఓ ఇంజమురి కాటయ్య మాట్లాడాతు. దివ్యాంగులకు చేయూతను అందించాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉ ందన్నారు. దివ్యాంగులు భవిష్యత్తులో అన్ని రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. సుధా చంద్రన్ ,అజిత్ జోగి వారి స్ఫూర్తితో వారి భవిష్యత్తు ను బంగారు బాటలు వేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాన్ పహాడ్ హెచ్ఎం లింగయ్య, నాగమణి, స్వప్న, బాబు, అంజయ్య, రేష్మ , పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్



దేవరకద్ర, నవంబర్ 03 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా మదనాపురం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసిన మండల నాయకులు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డె కృష్ణ,మదనాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్,మండల ప్రధాన కార్యదర్శి జగదీష్,మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు ఆవుల రాఘవేంద్ర,టౌన్ అధ్యక్షులు రామకృష్ణ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకట్ నారాయణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మనివర్ధన్ రెడ్డి,మాజీ మండల యూత్ ప్రెసిడెంట్ మహేష్, మార్కెట్ డైరెక్టర్ జానయ్య,నాయకులు శ్రీను హనుమాన్ రావు, అజ్జకోలు రాజిరెడ్డి,వడ్డె రాములు, మాజీ ఎంపిటిసి కురుమయ్య,రవీందర్ రెడ్డి,నెలివిడి మాజీ సర్పంచ్ కొండన్న, శంకరంపేట గ్రామ అధ్యక్షులు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకాంత్ చారి వర్ధంతి



**- శ్రీకాంత్ ఆచారి త్యాగం ఉద్యమానికి ఊపిరి ప్రత్యేక రాష్ట్రంకి మలుపు**

నేరేడుచర్ల, డిసెంబర్ 03 (తీన్మార్ న్యూస్): తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు శ్రీకాంత్ చారి వర్ధంతి ఘనంగా టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు పలుకులు మాట్లాడుతూ శ్రీకాంత్ చారి మలిదశ ఉద్యమంలో ప్రాణ త్యాగాలు అర్పించారు టిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ బాబు, మాజీ ఎంపీపీ చిన్నబోయిన సైదులు అప్పిరెడ్డి శ్రీధర్, నవీన్ చిత్తలూరు సైదులు పిచ్చిరెడ్డి జింకల రామస్వామి నాగరాజు రాజేష్ వినాయకరావు తదితరు టిఆర్ఎస్ పార్టీ నాయకులు అభిమానులు ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు

## మండలంలో ఆర్ఎంపీ నూతన కమిటీలు



పెద్దమందడి, డిసెంబర్ 03 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా పెద్దమందడి మండల కేంద్రం లో మంగళవారం ఆర్ఎంపీ డాక్టర్ మండల అధ్యక్షుడిగా ముంత సురేష్ ని ఎన్నుకున్నారు. తెలంగాణ ఆర్.ఎంపి పి.ఎం.పి వెల్ఫర్ అసోసియేషన్ వనపర్తి జిల్లా అధ్యక్షులు ఆనంద్ గారు జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్న డానియల్ ,జిల్లా గౌరవ అధ్యక్షులు పురుషోత్తం రాష్ట్ర నాయకులు స్వామి నాయుడు కృపాకర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ గారు పానగల్ మండల్ అధ్యక్షుడు యూసుఫ్ ఆధ్వర్యంలో పెద్దమందడి మండల నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. మండల ప్రధాన కార్యదర్శిగా నాగరాజు .ఉపాధ్యక్షులు ఎండి. హుస్సేన్ పెద్దమందడి కోశాధికారి సురేష్ విరాయిపల్లి ప్రచార కార్యదర్శిగా రామకృష్ణ పామిరెడ్డిపల్లి శేఖర్ సలహాదారుగా ఎన్నుకోవడం జరిగింది.

## హైవేపై చిరుత కలకలం..




హైదరాబాద్ : గుర్తు తెలియని వాహనం చిరుతను ఢీకొన్న ఘటన కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం చంద్రాయన్‌పల్లి %-% దగ్గి మధ్య 44వ జాతీయ రహదారిపై జరిగింది. దీంతో కొద్దిసేపు చిరుత రోడ్డుపైనే కదలకుండా కూర్చుండిపోయింది. గాయాలైన చిరుత అనంతరం అటవీ ప్రాంతంలోకి వెళ్లిపోయింది. చిరుతను చూసి ఆ దారి వెంట వెళ్లే ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. ఘటన స్థలానికి కామారెడ్డి రేంజ్ ఆఫీసర్ రమేశ్, సెక్షన్ ఆఫీసర్ ముబాషీర్ అలీ, ఫారెస్ట్ సిబ్బంది చేరుకొని చిరుత కోసం గాలిస్తున్నారు.

# విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్న ప్రభుత్వం

**మెస్ చార్జీలు పెంచిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు**

**- దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయిస్తాం**

**- మదనాపురం అధ్యక్షుడు బి.మహేందర్ నాయుడు**




దేవరకద్ర, డిసెంబర్ 03 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని బిసి పొలిటికల్ జెఎసి మదనాపురం మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు అన్నారు.మంగళవారం వనపర్తి జిల్లా మదనాపురం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను సందర్శించి,ప్రత్యేక అధికారి రేణుక సమక్షంలో వంటగది,వసతి ఏర్పాట్లను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ బిసి పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఆదేశాల మేరకు పరిశీలనకు వచ్చామన్నారు.మెనూ ప్రకారం భోజనం పెడుతున్నట్లు విద్యార్థులు చెప్పడం సంతోషకరమన్నారు.ప్రభుత్వం విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ఈ మధ్యనే మెస్ మరియు కాస్మోటిక్ చార్జీలు 40% పెంచిందన్నారు.ఇక్కడ సిసి కెమెరాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని,బిసి పొలిటికల్ జెఎసి ఆధ్వర్యంలో దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. ప్రహరి గోడ లేకపోవడంతో విద్యార్థులకు చాలా ఇబ్బందిగా ఉందని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ప్రహరీ గోడ నిర్మాణానికి కృషి చేస్తామన్నారు.విద్యార్థులకు మంచి భోజనం,వసతి కల్పిస్తున్న సిబ్బందిని అభినందించారు.ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జేఏసీ నాయకులు వెంకటన్న గౌడు,అంజన్న యాదవ్,రాఘవేందర్ గౌడ్,శివశంకర్,తదితరులు పాల్గొన్నారు.

# 6 గ్యారంటీల అమల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**- నరేంద్ర మోడీ పాలనలో భారత అవని పులకించింది**

**- నేడు మక్తల్ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ**

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి**



మక్తల్, డిసెంబర్ 03 (తీన్మార్ న్యూస్): మక్తల్ నియోజకవర్గ పరిధిలోని బాలరాంరెడ్డి ఇంటి ఆవరణంలో ప్రసన్న బాలరామిరెడ్డి అధ్యక్షతన బిజెపి రాష్ట్ర శాఖ మేరకు కాంగ్రెస్ ఆరు గారడి గ్యారెంటీ లపై 66 హామీలపైన విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఇట్టి సమావేశ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గారడి గ్యారంటీల పైన 66 హామీలపైన ప్రజల మనసు మళ్లించేందుకు రైతు పండుగ సంబరాలు జరుపుకుంటున్నారని సన్న వడ్లకి 500 రూపాయల బోనస్ మరి దొడ్డు వడ్ల సంగతి ఏమిటని వయోవృద్ధులకు 4000 పెన్షన్ ఎక్కడని మహాలక్ష్మి పథకం ఏమైంది రైతు భరోసా కింద 15 వేల రూపాయలు కౌలు రైతులకు 12 వేల రూపాయలు ఎంతమందికి ఇచ్చారని కల్యాణలక్ష్మి కింద తులం బంగారం సంగతి ఏమిటి అని గృహలక్ష్మి పథకం ఏమైందని ఆటో డ్రైవర్ కి ప్రతినెల 1000 రూపాయలు ఎవరికైనా ఇచ్చారా అనే ప్రస్తుత పాలకులని ఆయన విలేకరుల సమావేశంలో సూటిగా ప్రశ్నించారు. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో భారత అవన్నీ పులకించిపోతుందని ప్రతి ఎకరాకు 19 వేల రూపాయలు ఎరువుల సబ్సిడీకి రైతులకు ఇస్తుందని కొనియాడారు గత ముఖ్యమంత్రి గారి అహంకారానికి నియంత్రతత్వ పోకటానికి విసుకు చెందిన తెలంగాణ ప్రజానీకం గత్యంతరం లేక హస్తానికి ఓటు వేసిందని తెలంగాణ కాంగ్రెస్ నాయకులు పాలకులు గుర్తుపెట్టుకుని ప్రజల సంక్షేమాన్ని తుస్సులో పెట్టుకొని ముందుకు వెళితే భవిష్యత్తు ఉంటుందని లేకుంటే తెరాసకు పట్టిన గతే కాంగ్రెస్కు పడుతుందని సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఇట్టి సమావేశంలో ప్రసన్న బాలరాంరెడ్డి,జయంత్ రెడ్డి,బలరాం రెడ్డి,కనకరాజు,అశోక్ రామ్,మాధవ్, నర్సప్ప,రాఘవేందర్,యాదిరెడ్డి, విజయరామ్ తదితరులు పాల్గొన్నారు.

# పేరుకే హైమాక్స్ లైట్లు వెలగని వెలుగు దీపాలు

**- గ్రామాల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి.. నేటికి స్పందన లేదు**

**- గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించండి**

**- ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్ డిమాండ్**



ఆత్మకూరు, డిసెంబర్ 03 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం కొంకనువానిపల్లి గ్రామంలోని సమస్యలు పరిష్కరించాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్ మంగళవారం రోజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని రోడ్లు విద్యుత్ సమస్యలను పరిశీలించారు అనంతరం గ్రామపంచాయతీ ఆఫీస్ ఎదురుగా ఐమాక్స్ లైట్లు పెట్టి ఏళ్ళు గడుస్తున్న విద్యుత్ కనెక్షన్ లేదు. అదేవిధంగా కొత్త కాలనీకి 20స్తంభాలు కాక 10 స్తంభాలు ఇచ్చారు మిగతా పది స్తంభాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామాల్లోని సమస్యలపై స్థానిక మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరికి వినతిపత్రం ఇచ్చిన కానీ నేటికీ ఎలాంటి స్పందనలేదని కాబట్టి గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి స్పందించి గ్రామాలఅభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

# జిల్లాను అవినీతి రహిత జిల్లాగా మార్చుదాం

**- అవినీతిని తరిమేద్దాం దేశాభ్యుదయానికి పునాదులు వేద్దాం**

**- డిసెంబర్ 3 నుండి 9 వరకు అవినీతి నిరోధక వారోత్సవాలు**

**- ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064**

**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా, డిసెంబర్ 03 (తీన్మార్ న్యూస్): మహబూబాబాద్ జిల్లాను అవినీతి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ అవినీతి నిరోధక శాఖకు సహకరించాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో అవినీతి నిరోధక వారోత్సవాల కరపత్రము, పోస్టర్, టోల్ ఫ్రీ నెంబర్ ను ఏసీబీ సి ఐ తో కలసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అవినీతిని తరిమేసి దేశాన్ని అభివృద్ధిపథం లో ముందుకు తీసుకెళ్తామని అన్నారు. మహబూబాబాద్ జిల్లాను అవినీతి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రజలు ఏసీబీ అధికారులకు సహకరించాలని పిలుపునిచ్చారు. జిల్లాలో డిసెంబర్ 3 నుండి 9 వరకు అవినీతి నిరోధక వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా లంచం అడిగితే ఇవ్వవద్దని, లంచం ఇవ్వాలని అడిగితే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064కు లేదా వరంగల్ రేంజ్ ఏసీబీ ఫోన్ నెంబర్ 9154388912 కు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మ చారీ, ఎ.సి.బి. సి.ఐ. రాజు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో శ్రీకాంత్ చారి వర్ధంతి వేడుకలు




జగిత్యాల జిల్లా, డిసెంబర్ 03 (తీన్మార్ న్యూస్): శ్రీకాంత్ చారి వర్ధంతి వేడుకలు జగిత్యాల జిల్లాలోని అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు జవ్వాజి శంకర్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్య మ అమరవీరుడు శ్రీకాంత్ చారి 15వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధికార ప్రతినిధి నచుపల్లి రెడ్డి హాజరై శ్రీకాంత్ చారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం జవ్వాజి శంకర్ మాట్లాడుతూ 2009 నవంబర్ 29 న హైద్రాబాద్ లోని ఎల్బీనగర్ చౌరస్తాలో అందరూ చూస్తుండగానే తన శరీరంపై పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకొని 5 రోజుల తరువాత యశోద ఆసు పత్రిలో డిసెంబర్ 3 తారికు నాడు మృతి చెందాడు మలిదశ తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి అమరుడు శ్రీకాంత్ చారి అని తన అమరత్వంతో యావత్ తెలంగాణ లో రాష్ట్ర సదనకై ముండదుగు వేశనడు అని కొనియాడారు 1200మంది ఆత్మ బలిదానాలు చేసుకున్న తెలంగాణ రాష్ట్రం లో ఉద్యమకారుల కు గుర్తింపు ఏదీ అని ప్రశ్నించారు త్యాగాలు అమరులవి బోగలు అనుభవించి రాష్ట్ర లో గత 10 సంవత్సరం రాలు ఉద్యమకారుల ను పట్టించుకో కపోవడం బాధకారమని. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అయిన ఉద్యమకారుల కు గుర్తింపు ఇవ్వాలని, వచ్చే సంవత్సరం నుండి శ్రీకాంత్ చారి వర్ధంతి, జయంతి, వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జనగాం రాజిరెడ్డి రాగుల రాజు నియోజక వర్గ కన్వీనర్ కొండ్రా ప్రేమ్ కుమార్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ భారతపు లింగారెడ్డి కోశాధికారి అరుముల్లా ఉమేందార్ ప్రధాన కార్యదర్శి గాజుల శ్రీనివాస్ కళాకారుల ప్రధాన కార్యదర్శి మాల్యాల సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగులు మనోధైర్యంతో ముందుకు సాగాలి

**సాటి మనిషిని ప్రేమించడం మానవత్వం**

**ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్**




మహబూబాబాద్ జిల్లా, డిసెంబర్ 03 (తీన్మార్ న్యూస్): మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం జాతీయ గ్రామీణ అభివృద్ధి సంస్థ, దివ్యాంగుల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్, డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మనోధర్యంతో విద్య, ఉపాధి, వ్యాపార రంగాల్లో దివ్యాంగులు ముందుకు సాగాలని, కోరారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యంగుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా దివ్యాంగుల కోసం ప్రత్యేక సమయం కేటాయించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని, వినికిడి లోపం, అంగవైకల్యం, తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, మాట్లాడుతూ దివ్యాంగుల కోసం ప్రభుత్వం కేటాయించిన వీల్ చైర్స్, ట్రై సైకిల్స్, మోటార్స్ సైకిల్స్, పెన్ షన్స్, తదితర సౌకర్యాలు కల్పిస్తున్నామని, వారికోసం ప్రత్యేక బ్యాంకు సబ్సిడీ రుణాలను తదితరాంశాలను పరిశీలించి కృషి చేస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ దివ్యాంగుల కోరికల మేరకు పరిశీలించి, అన్ని పరిష్కరిస్తామని జిల్లా వ్యాప్తంగా ఉన్న దివ్యాంగుల కోసం ప్రత్యేక సమయం కేటాయిస్తామని, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు, డిపిఓ హరిప్రసాద్, దివ్యాంగుల సంఘం నాయకులు తదితరులు వారి సంక్షేమపై మాట్లాడారు. అనంతరం దివ్యాంగుల క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచిన వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు వెల్ఫేర్ అధికారిని, ధనమ్మ, సిడిపిఓలు శిరీష, నిలోఫర్, ఎల్లమ్మ, ఉష రాణి, సులోచన తదితరులు పాల్గొన్నారు.

# రైతులను దోపిడికి గురి చేస్తే సహించేది లేదు

**- శాసన సభ్యులు గండ్ర సత్యనారాయ రావు**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, డిసెంబర్ 03 (తీన్మార్ న్యూస్): రైతులను దోపిడికి గురి చేస్తే సహించేది లేదని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయ రావు మిల్లర్లను హెచ్చరించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి రెవెన్యూ, పౌర సరఫరాలు, పౌర సరఫరాల సంస్థ డిఎం, డిఆర్డీఏ, సహకార, మార్కెటింగ్, మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బందికి గురి చేస్తే సహించని అన్నారు. ఆరుగాలం కష్టించి పండించిన అన్నదాతను తాలు, తరుగు పేరుతో మిల్లర్లు ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని, మిల్లులను సీజ్ చేస్తామని తెలిపారు. ఇష్టం లేకపోతే తీసుకోవద్దని మిల్లులను మూత పెట్టుకోవాలని, అంతేకాని రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. నష్టపోతున్నామని చెప్పినప్పుడు వ్యాపారాలు ఎందుకు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవస్థ ఎందుకు ఉందని బంద్ పెట్టుకోవాలని అన్నారు. రైతులను దోపిడీ చేస్తే ప్రజాప్రతినిధులు, అధికారుల ఉండి దేనికని ఆవేదన వ్యక్తం చేశారు. అడ్డగోలుగా దోచుకుంటే చూస్తూ ఊరుకునేది లేదని, రైతులను ఎందుకు వేధిస్తున్నారని మనమేమన్న ఏమైనా బ్రిటిష్ పాలనలో ఉన్నామా చెప్పండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యాపారులు మీరు ఎదగాలి కానీ రైతులను దోపిడీ చేయొద్దని పేర్కొన్నారు. బ్రతిమిలాడి ఇవ్వాల్సిన అవసరం లేదని, అలాంటి మిల్లులను బందు పెట్టి ఇతర మిల్లులకు తరలిస్తామన్నారు. రైతు నుండి ఫిర్యాదు వస్తే మిల్లును సీజ్ చేస్తామని హెచ్చరించారు. ట్రక్ షీట్ ఇచ్చిన తర్వాత డిసిఓ, డిఆర్డిఓ, డిఎం, మిల్లర్లదే బాధ్యతని, రైతుకు ఎలాంటి బాధ్యత ఉండదని ఆయన స్పష్టం చేశారు. కాటా పెట్టిన తర్వాత రైతుకి ఏం సంబంధం అని ఆయన ప్రశ్నించారు. అడ్డంగా మాట్లాడటం సమంజసం కాదని రైస్ మిల్లర్లు పెత్తనం చేస్తామంటే కుదరదని మానవత్వం ఉండాలని పేర్కొన్నారు. దోపిడీ జరిగితే చర్యలు ఉంటాయని, మిల్లర్ల వద్ద అధికారులు ఎందుకు మూడు గంటలు ఉండాల్సిన అవసరం ఏంటని డిసిఓను ప్రశ్నించారు. చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సహకార సంఘాలు కమిషన్లు తీసుకుంటున్నారు కానీ రైతులకు సేవ చేయుటంలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను మిల్లర్ల వద్దకు పంపొద్దని డిసిఓ, డిఆర్డిఓదే బాధ్యత ఉందని తెలిపారు. రైతుల బాధ చెప్పనలవి కాకుండా ఉన్నదని ఆయన పేర్కొన్నారు. మిల్లరులపై ఏం చర్యలు తీసుకొన్నారో చెప్పాలని డిసీఓను ప్రశ్నించారు. ఈ సందర్భంగా కొనుగోలు ప్రక్రియపై మొగలపల్లి సింగిల్ విండో చైర్మన్ తో ఫోన్లో మాట్లాడించారు. ఎందుకు ఇలా జరుగుతుందని డీసీవో ను ప్రశ్నించగా ఒకటి, రెండు చోట్ల జరుగుతుందని డిసిఓ చెప్పిన సమాధానంపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 12 రోజుల నుంచి రైతులను మిల్లర్లు ఎందుకు ఇబ్బంది పెడుతున్నారని డిసిఓ చర్యలు తీసుకోవడం లేదని, కొనుగోలులో కమిషన్లు మాత్రం కావాలని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయితా ప్రకాష్ రెడ్డి, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిసిఎస్ఓ శ్రీనాథ్, డిఎం రాములు, సహకార అధికారి వాలియానాయక్, డిఆర్డిఓ నరేష్, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా జరిగిన పట్టణ దినోత్సవ విజయోత్సవాలు

**- అబ్బురపర్చిన నృత్య రూపక కళా ప్రదర్శనలు**

**- కాళోజీ కళాక్షేత్రంలో వైభవంగ జరిగిన ప్రజా పాలన విజయోత్సవాలు**



హనుమకొండ జిల్లా, డిసెంబర్ 03 (తీన్మార్ న్యూస్): ప్రజాపాలన విజయోత్సవాలను పురస్కరించుకుని జిడబ్ల్యూ ఎంసీ ఆధ్వర్యంలో కాళోజీ కళాక్షత్రంలో పట్టణ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. మంగళవారం సాయంత్రం కాళోజీ కళాక్షత్రంలో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలను గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామి రెడ్డి, కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే, కార్పొరేటర్ రావుల కోమల లతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. నగరంలోని మహిళలు, విద్యార్థులు, చిన్నారులు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను చాటుతూ చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు, కూచి పూడి, కోలాటం, జానపద నృత్యాలు, అన్నమాచార్య సంకీర్తనలు, నృత్యగాన రీతులు వీక్షకుల్ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు అందర్నీ అబ్బురపర్చాయి. పట్టణ దినోత్సవ వేడుకల సందర్భంగా స్వయం సహాయక సభ్యులకు, వీధి వ్యాపారులకు, ఇందిరా మహిళ శక్తి నిర్వహాకులకు మొత్తం 610 మందికి 8 కోట్ల 79 లక్షల రూపాయల బ్యాంక్ లింకేజే చేక్కులను. మేయర్, కుడా చైర్మన్, కమిషనర్ అందజేశారు. విశిష్టత సేవలు అందించిన పారిశుద్ధ్య కార్మికులకు, డి ఆర్ ఎఫ్ సిబ్బంది, అర్బన్ మలేరియా సిబ్బంది, ఉత్తమ ప్రదర్శన కనబర్చిన మెప్మా సిబ్బంది, ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ నిర్వాహకులకు శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపిక, ప్రశంసా పత్రాలను అందించారు. ఉత్తమ సాంస్కృతిక ప్రదర్శించిన విజేతలకు మేయర్ , కుడా చైర్మన్, కమిషనర్ లు జ్ఞాపిక, ప్రశంసా పత్రాలను అందించి సన్మానించారు. అంతకు ముందు వరంగల్ జిల్లా సాంస్కృతిక సారథి కళకారులు ఆలపించిన పాటలు, నృత్యాలు ప్రజాపాలన విశిష్టత చాటాయి. వివిధ ప్రదర్శనలతో కాళోజీ కళాక్షేత్రం సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో బల్దియా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర , హన్మకొండ డిఆర్ ఓ గణేష్, డిఆర్డీఓ శ్రీను, బల్దియా అన్ని శాఖల వింగ్ అధికారులు, సిబ్బంది, మెప్మా సిబ్బంది పలువురు కళాకారులు, కళాభిమానులు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

వరంగల్ జిల్లా, డిసెంబర్ 03 (తీన్మార్ న్యూస్): వరంగల్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్యశారద తనిఖీ చేశారు. కార్యాలయాన్ని మొత్తం కలియ తిరుగుతూ సిబ్బందితో మాట్లాడారు. కార్యాలయంలో పనిచేసే సిబ్బంది వివరాలతో పాటు వారు ఏ ఏ విధులు నిర్వర్తిస్తున్నారని తహసీల్దార్ ఇక్బాల్ తో అడిగి తెలుసుకున్నారు. భద్రపరిచిన రికార్డులు, వీడియో కాన్ఫరెన్స్, రిజిస్ట్రేషన్ గదులను పరిశీలించారు. రికార్డులను జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. రిజిస్ట్రేషన్ ధరణి ప్రక్రియ సక్రమంగా జరపాలన్నారు అనంతరం కార్యాలయం ఆవరణలో ఉన్న ఆధార్ కేంద్రంను, పరిశీలించారు. వివిధ పనుల కోసం కార్యాలయంనకు వచ్చిన ప్రజలను నేరుగా కలిసిన కలెక్టర్, మండల కార్యాలయం సిబ్బంది పనితీరు గురించి అడుగగా, ప్రజల నుంచి సానుకూల స్పందన వచ్చింది. కార్యాలయం ఆవరణలో యేండ్ల క్రితం నుండి ఉన్న చెట్లను వాటి వివరాలు కనుక్కున్నారు. ఆఫీసులోకి వచ్చే ప్రజల వాహనాలను క్రమపద్ధతిలో పార్కింగ్ జరిగేలా చూడాలని, అలాగే



కార్యాలయం చుట్టూ ఉన్న చెత్త చెదారం తొలగించి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ కు ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట వరంగల్ తహసీల్దార్ ఎండీ ఇక్బాల్, డిప్యూటీ తహసీల్దార్ సుమన్, ఏఎస్ఓ వెంకన్న, ఆర్ ఐ లు కృష్ణమూర్తి, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# వర్షానికి తడిసిన వరి ధాన్యం





## తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతన్నలు

ఆత్మకూర్, డిసెంబర్ 03 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని స్థానిక ఆత్మకూరు మార్కెట్ యాల్లో మంగళవారం కురిసిన వర్షానికి వరి ధాన్యం తడిసింది. రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఆరు నెలల కష్టపడి పండించిన వరి ధాన్యం పంట అమ్ముకునే సమయంలో అకాల వర్షానికి మార్కెట్ యార్డ్ లో కల్లాల వద్ద తడిసిపోవడంతో తీవ్ర నష్టం ఏర్పడింది ఇప్పటికే వారం పది రోజుల నుంచి రోడ్డుపై వరి ధాన్యాన్ని ఎండబెట్టి మ్యాచరు వచ్చే సమయంలో అకాల వర్షానికి తడిసిపోవడంతో తీవ్ర నష్టం గురవుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాబట్టి స్థానిక అధికారులు ఇట్టి సమస్యపై స్పందించి తక్షణమే తడిసిన వరి ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు వేడుకుంటున్నారు.

# రెండు రోజుల్లో డేటా ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేయాలి

**– జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, డిసెంబర్ 03 (తీన్మార్ న్యూస్): రెండు రోజుల్లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియ పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, సీఎం కప్,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక తదితర విషయాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన తో కలసి జిల్లాలోని ఆర్డీవోలు, తాసిల్దార్ లు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలుమరియు సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీలో రాష్ట్రస్థాయిలో వెనుకబడి ఉన్నామని అసహనం వ్యక్తం చేశారు. రానున్న రెండు రోజుల్లో 100 శాతం కుటుంబ సర్వే డేటా ఎంట్రీ పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. దానికి గాను డే అండ్ నైట్ షిఫ్ట్ లలో డేటా ఎంట్రీ ప్రక్రియ చేపట్టాలని, అందరూ ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలు నిరంతరంగా పర్యవేక్షిస్తూ పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులు ఎంపిక ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం చేపట్టాలని అధికారులను. అర్హులైన నిరుపేదల నుండి దరఖాస్తులను సేకరించాలన్నారు. ప్రతి దరఖాస్తుకు దరఖాస్తుదారుల యొక్క ఫోటో మరియు దరఖాస్తుదారుడు ప్రస్తుతం నివాసముంటున్న గృహం ఫోటో జతపరచాలన్నారు. డిసెంబర్ 4 వరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు. క్షేత్రస్థాయిలో పర్యటించి లబ్ధిదారులు దరఖాస్తులను పూర్తి చేయాలన్నారు. డిసెంబర్ 5న తాసిల్దార్ కార్యాలయం మరియు పంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారుల జాబితాను నోటీసు బోర్డులో ప్రదర్శించాలన్నారు. డిసెంబర్ 6న లబ్ధిదారుల జాబితాలో ఏమైనా అభ్యంతరాలు వస్తే విచారణ చేపట్టి నివేదికలు సమర్పించాలన్నారు. డిసెంబర్ 7వ తేదీన లబ్ధిదారుల తుది జాబితాను తాసిల్దార్లు సిద్ధం చేయాలన్నారు. రాష్ట్ర క్రీడా శాఖ 36 క్రీడలలో సీఎం కప్ నిర్వహించడానికి షెడ్యూల్ విడుదల చేసిందని తెలిపారు. దీనిలో భాగంగా గ్రామ మరియు మండల స్థాయిలో అథ్లెటిక్, ఫుట్బాల్, వాలీబాల్, కోకో మరియు కబడ్డీ క్రీడలు నిర్వహించేందుకుగాను తగిన ప్రణాళికలుసిద్ధం చేయాలన్నారు. గ్రామ, మండల మరియు జిల్లా స్థాయిలో క్రీడాకారులకు మరియు ఈ సీఎంకు పోటీల నిర్వహణపై విస్తృత స్థాయిలో ప్రచారం మరియు అవగాహన కల్పించాలని ఎంపీడీవోలు పంచాయతీ సెక్రటరీలను ఆదేశించారు. ప్రభుత్వం సీఎం కప్ క్రీడలలో పాల్గొనేందుకు గాను క్రీడాకారులు ఆన్లైన్లో నమోదు చేసుకునే అవకాశం కల్పించిందని కలెక్టర్ తెలిపారు.

# జీపీ సిబ్బందికి ప్రభుత్వ గ్రాంట్ ద్వారా వేతనాలు అందించాలి..

**– మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డికి వినతి**

మల్హర్ రావు: కారొబార్,బిల్ కలెక్టర్లను ఎంపీ డబ్ల్యూ నుంచి మినహాయించి,ప్రత్యేక హొదా కల్పించి,ఇతర జీపీ సిబ్బందికి ప్రభుత్వ గ్రా%శీ%ట్ ద్వారా వేతనాలు అంధించాలని తెలంగాణ రాష్ట్ర గ్రామపంచాయతీ కారొబార్ అండ్ సిబ్బంది అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ లో రాష్ట్ర సినిమాటోగ్రఫీ, ఆర్అండ్ బి శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి వినపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. గత ప్రభుత్వం జిఓ ఎంఎస్ 51 తీసుకొచ్చి రాష్ట్ర వ్యాప్తంగా జిపిల్లో పనిచేసే కారొబార్, బిల్ కలెక్టర్లు,పెన్ను పట్టి రాసే తమను పారపట్టి కాల్వలు తీసేవిధంగా తమ ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం తీసుక వచ్చిన అర్థం పర్థం లేని జీవోలతో గ్రామపంచాయతీ పనిచేసే తాము తీవ్రమైన ఒత్తిడికి గురైనట్లుగా తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చుటకు పూర్తిస్థాయిలో గ్రామాల్లో తమవంతుగా కృషి చేసినట్లుగా తెలిపారు.



కావున ఏంఎస్ జీవో 60 ప్రకారం తమ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో సైతం పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఏగిరెలా తమవంతుగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వామి, పాషా, వెంకటేష్, ప్రశాంత్ పాల్గొన్నారు.

# జిల్లాను అవినీతి రహిత జిల్లాగా మార్చుదాం

**– అవినీతిని తరిమేద్దాం దేశాభ్యుదయానికి పునాదులు వేద్దాం**

**– డిసెంబర్ 3 నుండి 9 వరకు అవినీతి నిరోధక వారోత్సవాలు**

**– ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064**

ములుగు జిల్లా, డిసెంబర్ 03 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లాను అవినీతి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ అవినీతి నిరోధక శాఖకు సహకరించాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో అవినీతి నిరోధక వారోత్సవాల కరపత్రము, పోస్టర్, టోల్ ఫ్రీ నెంబర్ ను ఏసీబీ సి ఐ తో కలసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అవినీతిని తరిమేసి దేశాన్ని అభివృద్ధిపథంలో ముందుకు తీసుకెళ్తామని అన్నారు. ములుగు జిల్లాను అవినీతి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రజలు ఏసీబీ అధికారులకు



సహకరించాలని పిలుపునిచ్చారు. జిల్లా లో డిసెంబర్ 3 నుండి 9 వరకు అవినీతి నిరోధక వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా లంచం అడిగితే ఇవ్వవద్దని, లంచం ఇవ్వాలని అడిగితే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064కు లేదా వరంగల్ రేంజ్ ఏసీబీ ఫోన్ నెంబర్ 9154388912 కు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి, వరంగల్ రేంజ్ ఏసీబీ సి ఐ రాజు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు, డీ ఏ లు మంజూరు చేయాలి

**– ఎస్టియుటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మాడుగుల పర్వత్ రెడ్డి**

కరీంనగర్: ఉపాధ్యాయులకు సంబంధించి దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న బిల్లులను సత్వరం మంజూరు చేసి వారి ఖాతాలకు జమ చేయాలని ఎస్టిటీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మాడుగుల పర్వత రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంకమ్మతోటలోని టీఎన్జీవో భవన్లో జరిగిన ఎస్టీయూ జిల్లా వార్షిక కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిపిఎఫ్ , టిఎస్జిఎల్ఐ ,మెడికల్ రియంబర్స్మెంట్, సప్లిమెంటరీ బిల్లులు , మెడికల్ బిల్లులకు సంబంధించి లక్షలాది రూపాయలు ఈ కుబేర్ లో నిలిచిపోయాయని వాటిని సత్వరం మంజూరు చేయాలని కోరారు. ఉపాధ్యాయుల సొమ్ము ఉపాధ్యాయుల అవసరాలకు అందుబాటులో లేకుండా పోతుందని వాపోయారు. మిగిలిపోయిన నాలుగు డీ ఏ లను వెంటనే మంజూరు చేయాలని, మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా స్థానికత కోల్పోయిన ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన బిల్లులు ప్రతినెలా చెల్లించాలని. మధ్యాహ్న భోజన పథకం అమలుకు పాఠశాలల్లో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. ఉపాధ్యాయుల, ఉద్యోగుల మెరుగైన వైద్య చికిత్సకు ప్రణాళికలను రూపొందించి అమలుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి ఆర్ శ్రీనివాస్, కట్టా రవీంద్రాచారి, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి డాక్టర్ ఆట సదయ్య, రాష్ట్ర బాధ్యులు పిన్నింటి తిరుపతిరావు, శనిగెరపు రవి, సాన కిషన్, కందుకూరి దయానంద్, దాసరి శ్రీధర్, వెలిచాల వెంకటస్వామి, కొట్టే లక్ష్మణరావు సీనియర్ నాయకులు మహాదేవుని నారాయణస్వామి జిల్లా ఆర్థిక కార్యదర్శి గుండ శ్రీనివాస్, జిల్లా నాయకులు యెనగంటి బాలాజీ, కోట శ్యామ్ కుమార్, నాం పవన్, సమ్మయ్య, తాటిపాముల శ్రీనివాస్, సంజీవ చారి, గోలి సతీష్, కిషన్ రావు, రాజేందర్ రెడ్డి, మాధవ స్వామి, నాగరాజ్, సమ్మయ్య, లక్ష్మణాచారి, దాసరి సుభాష్, కందుకూరి శ్రీనివాస్, రాజు, శ్రీనివాస్ రెడ్డి, చొప్పదండి రామకృష్ణ , సంజీవ్ తదితరులతోపాటు మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్**



జనగామ జిల్లా, డిసెంబర్ 03 (తీన్మార్ న్యూస్): మంగళవారం, జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్), చిల్పూర్ మండలంలోని మల్కాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఐకేపీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోళ్ళ రిజిస్టర్ లను తనిఖీ చేసి, ఎప్పటికప్పుడు కొనుగోళ్ళ వివరాలను సక్రమంగా నమోదు చేయాలని, వాటిని సరైన విధంగా నిర్వహించాలని కేంద్ర నిర్వాహకులకు సూచించారు. అలాగే కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతం, టోకెన్లు, గన్నీ బ్యాగుల గురించి ఆరా తీశారు. అదే విధంగా



టార్పాలిన్లు సరిపడా అందుబాటులో ఉంచుకోవాలని, ధాన్యాన్ని కేంద్రంలో ఎక్కువ రోజుల వరకు నిల్వ చేయకుండా, తేమ శాతం రాగానే తూకం వేసి మిల్లులకు తరలించాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, సజావుగా నిర్వహించాలని, ధాన్యం కొనుగోళ్లలో అవకతవలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ క్లాస్ చదివి.... కోట్లలో మోసం

హైదరాబాద్: పాతికేళ్ల యువకుడు పెట్టుబడులు, లాభాల పేరుతో పలువురు ప్రముఖుల్ని మోసం చేశాడు. పదో తరగతి కూడా పాస్ కాకుండానే కోట్లలో కుచ్చుటోపీ పెట్టాడు.విశాఖకు చెందిన తొనంగి కాంతిదత్ వ్యవహారం ఇప్పుడు హైదరాబాద్ సెలబ్రిటీలను షాక్కు గురి చేస్తోంది. బాధితులు అతని మాటలు ఎలా నమ్మారనేది ప్రశ్నగా మారింది.చదివింది పదో తరగతి, పాతికేళ్ల లోపు వయసు, చీటింగ్ తెలివి తేటల్లో మాత్రం ఆరితేరిపోయాడు. అధిక లాభాల పేరుతో ప్రముఖులను పెట్టుబడుల ఉచ్చులోకి దించి కోట్లలో నిలువునా ముంచేశాడు. విశాఖపట్నంకు చెందిన తొనంగి కాంతిదత్ నిర్వాకంతో పలువురు ప్రముఖులు కోట్ల రుపాయలు పోగొట్టుకున్నారు. మోసం చేయడమే లక్ష్యంగా క్రిమినల్ తెలివి తేటలతో షార్ట్టైమ్లో కోట్లు కొల్లగొట్టాడు.పదో తరగతి ఫెయిలైన తర్వాత జులాయిగా తిరిగిన కాంతిదత్ కొన్నేళ్ల క్రితం విశాఖపట్నంలో ఓ ఈవెంట్ నిర్వహించాడు. ఆ కార్యక్రమానికి కొందరు సెలబ్రిటీ లను పిలిపించాడు. ఆ తర్వాత వారితో పరిచయాలు పెంచుకున్నాడు. వారి ద్వారా పలువురు రాజకీయ, సినీ తారలతో పరిచయం చేసుకుని, వారితో ఫొటోలు దిగేవాడు. ఆ తర్వాత వారంతా తన వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టారని మరికొందరిని నమ్మించాడు. విశాఖపట్నంలో మొదట పింక్థాన్ పేరుతో ఓ కార్యక్రమాన్ని నిర్వహించాడు. డిజైనర్ శిల్పారెడ్డితో పాటు పలువురు ప్రముఖులు దీనికి హాజరయ్యారు.ఈ కార్యక్రమం కోసం విశాఖపట్నానికి చెందిన శిరీ షారెడ్డి నుంచి రూ.60 లక్షలు వసూలు చేశాడు. 18ఏళ్ళ వయసులో 2018లో కుటుంబంతో పాటు హైదరాబాద్కు షిఫ్ట్ అయ్యాడు. విశాఖలో నిర్వహించిన పింక్థాన్ కార్యక్రమంలో పరిచయమైన శిల్పారెడ్డితో కలిసి 'సస్టెయినబుల్ కార్ట్' పేరుతో జూబ్లీహిల్స్ కేంద్రంగా వర్యా వరణ హితమైన ఉత్పత్తుల విక్రయ కేంద్రాన్ని ప్రారంభించారు. అందులో శిల్పారెడ్డి కూడా రూ.2 కోట్లు పెట్టుబడి పెట్టింది. క్రమంగా నష్టాలు రావడంతో ఉద్యోగులకు జీతాలు చెల్లించకపోవడంతో శిల్పా రెడ్డి ఆ సంస్థ నుంచి బయటకు వచ్చేశారు.ఆ తర్వాత కోకాపేటలో నివాసం ఏర్పరచుకున్న కాంతిదత్ నయోమి హోటల్స్ పేరుతో జూబ్లీహిల్స్ తరువాత బంజారాహిల్స్, ఖాజాగూడ ప్రాంతాల్లో బ్రాంచీలు ప్రారంభించాడు. ఈ హోటల్స్ కోసం ఏపీకి చెందిన మాజీ మంత్రి కుటుంబంతో పాటు సినీనటుడి కుటుంబం భాగస్వాములుగా ఉన్నారని చెప్పి సౌమ్య అనే మహిళతో పాటు మరో మహిళ నుంచి రూ.1. 40 కోట్ల పెట్టుబడులు సేకరించాడు. ఆ తర్వాత బంజా రాహిల్స్, ఖాజాగూడలలో హోటల్స్ మూసేశాడు. పెట్టుబడులు పెట్టిన వారిని మోసం చేశాడు. దీంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఆ తర్వాత హైదరాబాద్లో తృతీయ జువెలర్స్ సంస్థను నెలకొల్పాడు. సినీ నటి ఒకరు అందులో భాగస్వామిగా ఉన్నట్టు ప్రచారం చేసి హైదరాబాద్కు చెందిన శ్రీజా రెడ్డి, ప్రవీణ్ అనే వారిని భాగస్వాములుగా చేర్చుకుని వారి నుంచి పెట్టుబడి పేరుతో రూ.5.8 కోట్లను వసూలు చేశాడు.జువెలర్స్లో పెట్టుబడి పేరుతో డబ్బులు తీసుకుని కాంతిదత్ తనను మోసం చేశాడని గత ఫిబ్రవరిలో శ్రీజారెడ్డి జూబ్లీ హిల్స్ పోలీసులకు చేసిన ఫిర్యాదు చేశారు. నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు కోర్టులో హాజరు పరచడంతో 14 రోజుల రిమాండ్ విధించడంతో చంచల్గూడ జైలుకు తరలించారు.నిందితుడు కాంతిదత్ పలువురు రాజకీయ నాయకులు, ఆధ్యాత్మిక కేంద్రాల నిర్వాహకులు, సినీ ప్రముఖులతో పరిచయాలు చేసుకుని వారి ద్వారా మరికొందరిని ఉచ్చులో చిక్కుకునేలా తెలివిగా నేరానికి పాల్పడినట్టు గుర్తించారు.

ప్రముఖులు హాజరయ్యే పార్టీలకు హాజరయ్యేవాడని వారితో పరిచయం చేసుకుని నేరాలకు పాల్పడినట్టు విచారణలో గుర్తించారు. బ్యాంకాక్కు చెందిన వారితో పెట్టుబడులతో పేరుతో చర్చలు జరుపుతున్నట్టు పోలీసులు గుర్తించారు.

నిందితుడిపై ఇప్పటికే పలు పోలీస్ కేసులు ఉన్నాయి. ఈ ఏడాది జులైలో మాదాపూర్లో కారుతో, ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టి రాపిడో డ్రైవర్ రాజశేఖర్ మృతి చెందిన కేసులో కాంతిదత్ ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. జూబ్లీహిల్స్ పోలీసులు గత ఏడాది డిసెంబరులో ఫోర్జరీ కేసు నమోదు చేశారు. ఆ కేసులో ముందస్తు బెయిలు పొందాడు.

# రన్నింగ్ లో రెండుగా విడిపోయిన గూడ్స్ ట్రైన్..

హైదరాబాద్: వేగంగా వెళుతున్న గూడ్స్ ట్రైన్ రెండుగా విడిపోయింది.. మధ్యలో లింక్ తెగిపోవడంతో కొన్ని బోగీలు వెనకే ఉండిపోయాయి. సిగ్నల్ పడకున్నా రైలు స్లో అవుతోంది ఏంటని చూసిన గార్డ్ కు బోగీల మధ్య లింక్ తెగిపోయి కనిపించింది. దీంతో లోకో పైలట్ ను అప్రమత్తం చేయగా.. అతను రైలును నిలిపేసి అధికారులకు సమాచారం అందించారు. తెలంగాణలోని మహబూబాబాద్ స్టేషన్ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. రైల్వే అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. మంగళవారం ఉదయం డోర్నకల్ రైల్వే స్టేషన్ నుంచి కాజీపేటకు వెళ్తున్న గూడ్స్ రైలు మహబూబాబాద్ స్టేషన్ సమీపంలో రెండుగా విడిపోయింది. బోగీల మధ్య లింక్ తెగడంతో వేగంగా వెళుతున్న గూడ్స్ రైలు ఇంజన్ నుంచి కొన్ని పెట్టెలు దూరమయ్యాయి. గూడ్స్ గార్డ్ వాకీటాకీ ద్వారా లోకో పైలట్ కు సమాచారం అందించి రైలును ఆపేశాడు. విషయం తెలిసి ఆ మార్గంలో వెళ్లాల్సిన రైళ్లను ఉన్నతాధికారులు నిలిపివేశారు. దీంతో ప్రమాదం తప్పినట్లయింది. ముందుకు వెళ్లిపోయిన రైలును వెనక్కి తీసుకువచ్చి లింక్ కలిపాక అధికారులు రైలును పంపించారు.

# ఐఏఎస్, ఐపీఎస్ మధ్య కోల్డ్ వార్

హైదరాబాద్:.ప్రభుత్వ పాలనలో ఐఏఎస్లే కీలకం. వాళ్లు సాఫీగా పనిచేస్తేనే ఫైళ్లు వేగంగా కదులుతాయి. సర్కార్ లక్ష్యాలు నెరవేరుతాయి. కానీ తెలంగాణ సర్కార్లో కీలక కీలక స్థానాల్లో పనిచేస్తున్న ఐఏఎస్ అధికారులకు, సర్కార్కు మధ్య గ్యాప్ ఉందన్న టాక్ వినిపిస్తోంది. ఇందుకు చాలా కారణాలున్నాయన్న చర్చ జరుగుతోంది. గతేడాది డిసెంబర్లో కాంగ్రెస్ ప్రభుత్వం కొలుదీరిన కొత్తలో ఐఏఎస్ అధికారులపై కొందరు మంత్రులు అనుమానాలు వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే.ప్రభుత్వానికి సంబంధించిన కీలక విషయాలను బీఆర్ఎస్ పెద్దలకు లీక్ చేస్తున్నారని ఆరోపణలతో హర్ట్ అయ్యారట పలువురు ఆఫీసర్లు. ఆ క్రమంలోనే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కీలక స్థానాల్లో ఉన్న ఐఏఎస్లను ప్రాధాన్యం లేని పోస్టులకు బదిలీ చేశారన్న ప్రచారం ఉంది. సీఎం ఆఫీస్ సహా ప్రధానమైన శాఖల్లో తమకు అనుకూలంగా అనుకున్న అధికారులను నియమించుకుంది ప్రభుత్వం. ఇది ఏ ప్రభుత్వం కొత్తగా కొలువుదీరినా చేసే పనే. అయితే పాత ప్రభుత్వంలో కీలకంగా ఉన్న కొందరు ఐఏఎస్ ల పట్ల కాంగ్రెస్ పెద్దలు అనుమానపు చూపులు చూడ్డమే ఇప్పుడు హాట్ టాపిక్ గా మారుతోందిఇక తాజాగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి, కొంత మంది ఐఏఎస్ అధికారులకు పొసగడం లేదన్న చర్చ జరుగుతోంది. కొన్ని రోజులుగా సీఎస్కు కొందరు ఐఏఎస్ల మధ్య కోల్డ్ వార్ నడుస్తోందని సెక్రటేరియట్ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. సీఎస్ శాంతికుమారి తీరును చర్చించేందుకు ఓ సీనియర్ ఐఏఎస్ అధికారి, మరికొందరు ఐఏఎస్ లతో వారం రోజుల క్రితం సీక్రెట్ మీటింగ్ పెట్టుకున్నారట.తమ శాఖల నిర్వహణలో సీఎస్ జోక్యం చేసుకుంటూ ఇబ్బందులు పెడుతున్నారని ఈ సమావేశంలో ఒకరిద్దరు ఐఏఎస్ లు వాపోయారని సమాచారం. కొందరు ఐఏఎస్లు తమకు అప్పగించిన బాధ్యతలను సరిగ్గా నిర్వహించడం లేదని సీఎం రేవంత్ రెడ్డి క్లాస్ తీసుకోవడం వెనుక కూడా సీఎస్ ఫీడ్ బ్యాక్ ఉందని అధికారులు భావిస్తున్నారట. ఇలా సీఎస్కు వ్యతిరేకంగా ఐఏఎస్ అధికారులు సమావేశం కావడంపై సచివాలయ ఉద్యోగులు, అధికారుల్లో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది.ఈ విభేదాల కారణంగానే సీఎస్ శాంతికుమారి అమెరికా టూర్ కు వెళ్లిన సందర్భంలోనూ ఎవరికీ ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించలేదని అంటున్నారు. ఇక కొత్తగా పెట్టిన కొన్ని రిస్ట్రిక్షన్స్ కూడా ఐఏఎస్ల ఆందోళనకు కారణమవుతోందట. స్పెషల్ చీఫ్ సెక్రటరీలు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, సెక్రటరీలు, డిపార్ట్మెంట్ ఉద్యోగులను ఉద్దేశించి సీఎస్ శాంతి కుమారి ఈ మధ్య కీలక సర్క్యులర్ జారీ చేశారు.ఇందులో ఐఏఎస్ అధికారుల విదేశీ టూర్లను బ్యాన్ చేయడంతో పాటు? స్టడీ టూర్స్, సెమినార్స్, వర్క్షాప్లను కూడా రద్దు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ప్రభుత్వ ఆఫీసులు, అధికారిక నివాసాల ఖర్చులు తగ్గించాలని ఆదేశించారు. ఐఏఎస్లు, ఉన్నతాధికారులు వాడుతున్న అధికారిక వాహనాల ఖర్చులను తగ్గించడమే కాకుండా, కొత్త వాహనాలను కొనుగోలు చేయకూడదని సర్క్యులర్లో మెన్షన్ చేశారు. అయితే ఇదంతా ఆర్థిక భారాన్ని తగ్గించుకోవడానికి మాత్రమేనని ప్రభుత్వం చెప్తుంటే..తమపై కావాలనే ఇలాంటి ఆంక్షలు విధిస్తున్నారని భావిస్తున్నారట ఐఏఎస్ అధికారులుఇదే సమయంలో ప్రతిపక్షాల నుంచి విమర్శలతో పాటు హెచ్చరికలు వస్తుండటంపై కూడా ఐఏఎస్ అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారట. సీఎం, మంత్రులను విమర్శించే క్రమంలో అపోజిషన్ పార్టీలు తమను టార్గెట్ చేస్తున్నాయని, పొలిటికల్ వార్లో తాము కార్నర్ అవుతున్నామని ఆవేదన చెందుతున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి విషయాల్లో తమకు అండగా ఉండాల్సిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ మాత్రం పట్టించుకోవడం లేదని కొంత మంది ఐఏఎస్ లు అంతర్గత సమావేశాల్లో వాపోతున్నారన్న చర్చ జరుగుతోంది. ఈ కోల్డ్ వార్ కు ఎలాంటి ముగింపు వస్తుందో చూడాలి మరి.

# పంచాయితీ కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించాలి

## ఏఐటీయూసీ నాయకుల కలెక్టర్ కు విజ్ఞప్తి

జగిత్యాల: గ్రామపంచాయతీ కార్మికులకు చెల్లించాల్సిన పెండింగ్ వేతనాలు దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ సంధర్భంగా అనంతరం ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు మునుగూరి హనుమంతు, ఏఐటియూసి కార్యదర్శి ఎండి ఉస్మాన్ లు మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలో పనిచేస్తున్నటువంటి సిబ్బందికి సుమారు 3 నెలలుగా వేతనాలు లేక కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేస్తూ జీవో నెంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దుచేసి పాత కేటగిరిలోనే యధావిధిగా అమలు చేయాలన్నారు. పే కమిషన్ నిర్ణయించిన మినిమం బేసిక్ ప్రకారం 19వేలు వేతనంగా చెల్లించాలని, అలోపు జీవో నెంబర్ 60 ప్రకారం స్లీపర్లకు రూపాయలు 15,600, పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రిషన్లు, డ్రైవర్లు, కారోబార్, బిల్ కలెక్టర్లకు 19,500 వేలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కార్మికులందరికీ ఈఎస్ఐ, పిఎఫ్, వారాంతపు, పండుగ, జాతీయ ఆర్థిక సెలవులు మంజూరు చేయాలని, 2011 జనాభా లెక్కల ప్రకారం కాకుండా గ్రామపంచాయతీ అవసర ప్రాతిపదికన కార్మికులను నియమించు కోవాలన్నారు. ట్రాక్టర్ డ్రైవర్ల అందరికీ పంచాయతీల ద్వారానే డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పించాలని, సంవత్సరానికి 3 జతలు యూనిఫాం, సరిపడా చెప్పులు, సబ్బులు, నూనెలు ఇవ్వాలన్నారు. కరోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిలుగా నియమించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వెన్న మహేష్, గ్రామపంచాయతీ యూనియన్ అధ్యక్షులు బిట్కు రాములు, మోతి మహేష్, సతీష్, తిరుపతి, గంగు, నర్సు తదితరులు పాల్గొన్నారు.

# కృత్రిమ మేథలో విద్యార్థులు ప్రావీణ్యం సంపాదించుకోవాలి

**-ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**-పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నూతన క్యాంపస్ ను ప్రారంభించిన మంత్రి**



మంథ: కృత్రిమ మేథలో విద్యార్థులు ప్రావీణ్యం సంపాదించుకోవాలని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచించారు.

బాచుపల్లిలో నిర్మించిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నూతన క్యాంపస్ ను ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.100 ఎకరాల సువిశాల ప్రాంగణంలో ఏర్పాటైన ఈ యూనివర్సిటీ నిర్మాణానికి ఇప్పటి దాకా రూ.35 కోట్లు వ్యయం చేసారు.ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం 39 వ వ్యవస్థాప దినోత్సవాలను కూడా మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ విశ్వవిద్యాలయ విద్యార్థులకు కంప్యూటర్ల వినియోగంలో ప్రావీణ్యం కోసం 100 కంప్యూటర్లను కేటాయించనున్నట్లు శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. విద్యార్థులు డిగ్రీలు పూర్తి చేసుకునేలోగా వారికి ఇష్టమైన రంగంలో నైపుణ్య శిక్షణ అందిస్తాం. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం పైనే సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం కృషి చేస్తోంది. మన సంస్కృతి, సంప్రదాయాల వారసత్వాన్ని భావితరాలకు అందించే లక్ష్యంతోనే తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటు అయిందన్నారు. పద్మభూషణ్ వరప్రసాద రెడ్డికి విశిష్ట పురస్కారం అందించిన మంత్రి శ్రీధర్బాబు. పురస్కారంతో పాటు లక్ష రూపాయల నగదు బహుమతి అందజేశారు.విశ్వవిద్యాలయ అభివృద్ధికి కోటి రూపాయల విరాళం వరప్రసాద రెడ్డి అందించారు. విశ్వవిద్యాలయం విద్యార్థుల చిత్ర లేఖనం ప్రతిభను అమెరికా, మలేషియా దేశాల్లో ఏర్పాటు చేసిన ప్రదర్శనల్లో చూసామన్నారు.ఇప్పటి దాక విశ్వవిద్యాలయ కీర్తిని చాటుతూ తెలుగు భాష ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటుతూ వచ్చిన మహనీయులకు ధన్యవాదాలు తెలిపారు.ఉప కులపతి నిత్యానందరావు నేతృత్వంలో ఇంకా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# అభివృద్ధి పేర విధ్వంసం సృష్టిస్తూ

# చిరువ్యాపారుల జీవితాలను రోడ్డుపై పడేశారు.

**- చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపకుండా దుకణాలు కుల్చారు.**

**- వ్యాపారులకు న్యాయం జరిగేదాకా పోరాటం.**

**- నేటి బజార్ బందు జయప్రదం చేయండి.**

**- రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్.**



గోదావరిఖని: రామగుండం నియోజకవర్గంలో గోదావరిఖని, ఎన్టీపిసి లో పాలకుల అభివృద్ధి పేరిట విద్వసం సృష్టిస్తూ వ్యాపారులను, చిరువ్యాపారులను ఆర్థిక నష్టానికి గురిచేస్తున్నారు... చిరు వ్యాపారులకు ఎటువంటి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయకుండా వారి వ్యాపార సంస్థలను కూల్చివేయడం వలన వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయి చిరువ్యాపారులకు న్యాయం జరిగేంతా వరకు పోరాడుతని బజరుబంద్ కు వ్యాపారులు ప్రజలు పాల్గొని జయపద్రం చేయాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ కోరారు. లక్ష్మినగర్, కళ్యాన్ నగర్, గణేష్ నగర్ ప్రాంతాల్లో రోడ్ల వెడల్పు పేర్ల మీద ఇండ్లు, షాపులను కూల్చి వేయడం వలన వ్యాపారస్తులు ఆర్థిక సంక్షోబానికి గురి అవుతున్నారని తెలిపారు. కళ్యాన్ నగర్ ప్రాంతంలో రోడ్లు తవ్వి వదిలేయడం వలన వ్యాపారాలు సాగాక ఆర్థిక నష్టానికి లోనవుతున్నారన్నారు. ఎన్టీపిసి గాంధీ మార్కెట్ చిరు వ్యాపారుల దుకాణాలను తొలగించడంతో వారు ఆకలితో అలమటిస్తు దిక్కు తోచని స్తితిలో ఉన్నారని వారికి ప్రత్యాంన్యాయం చూపించి వారిని ఆదుకోవాలన్నారు. రోజురోజుకు జనాభ తగ్గుతున్న రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో వ్యాపారాలు నడవక ఇబ్బంది పడుతున్న స్తితిలో సుందరీకరణ పేరిట, రోడ్డు విస్తరణ పేరిట, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పేరిట ప్రశాంతంగా ఉన్న వ్యాపార ప్రాంతాల్లో కల్లోలం రేపుతున్న కూల్చివేతలకు నిరసనగా వ్యాపారులు, చిరువ్యాపారులు, కార్మిక కర్షక సకలజనులు ఐక్యం అవ్వాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఈ నేపథ్యంలో కూల్చివేతలను నిలిపి వేయాలని చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసిన తరువాతే వారి షాపులను తొలగించాలని అన్నారు. రోడ్డు వెడల్పుతో లక్ష్మినగర్లో నిర్మాణాల కూల్చివేతలకు గురి అయ్యే ఇండ్లకు వ్యాపార సంస్థలకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ 03 వ తేది మంగళవారం గోదావరిఖని, ఎన్టీపిసిలో జరిగే బజార్ బంద్ వ్యాపారులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం: ప్రజలు తమ సమస్యల పరిష్కారం కొరకు సమర్పించిన అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే పురస్కరించుకుని కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. కలెక్టరేట్ లో చేయూత పించనులు, సదరం సర్టిఫికెట్ లకు సంబంధించిన దరఖాస్తు, ఫిర్యాదుల సహాయక కేంద్రాన్ని జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డా. పి.శ్రీజ తో కలిసి పరిశీలించి వచ్చిన దరఖాస్తులను రిజిస్టర్ లో ఎప్పటికప్పుడు నమోదు చేసి పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని ఆదేశించారు.గ్రీవెన్స్ సెల్ లో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన క్రింద శిక్షణ పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు బ్యాంకర్లు లోన్ల విషయంలో ఇబ్బందులు పెడుతున్నారని, వీటిని పరిష్కరించి లబ్ధిదారులకు రుణాలు త్వరగా మంజూరు అయ్యేలా చూడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, లీడ్ బ్యాంక్ మేనేజర్ కు రాస్తు నిబంధనల ప్రకారం రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. బోనకల్ మండలానికి చెందిన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ప్రతినిధులు మండల కేంద్రంలో ఉన్న 3 మద్యం దుకాణాలలో మద్యం అధిక రేట్లను అరికట్టాలని, బెల్ట్ షాపులను నియంత్రించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ కు రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం నగరం వేణుగోపాల్ నగర్ కు చెందిన ఎం. వెంకట నరసమ్మ తన ఇంటికి ఆన్ లైన్ పన్ను జనరేట్ కావడం లేదని, తమ ఇంటి నెంబర్ కూడా తప్పుగా నమోదు అయిందని, వీటిని సరి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. తిరుమలాయపాలెం మండలం రమణ తండా కు చెందిన ఎం. సునీత ఆశ వర్కర్ గా పని చేస్తున్నానని, ఆరోగ్య సమస్యల వల్ల మధ్యలో విధులకు హాజరు కాలేదని, ప్రస్తుత ఆరోగ్యం కుదుటపడిందని తనకు మరోసారి ఆశ వర్కర్ గా విధులలో చేర్చుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కు రాస్తూ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి రాజేశ్వరి, కలెక్టరేట్ పరిపాలన అధికారిణి అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నగదు రహిత లావాదేవీలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలి

**-మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**



మంథని: నగదు రహిత లావాదేవీలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మంథని కెడిసిసి బ్రాంచ్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత - నగదు రహిత లావాదేవీలపై మండలంలోని పుట్టపాక గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన సమవేశానికి సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ బ్యాంకుల లావాదేవీలన్ని డిజిటలీకరణ జరిగినందున ప్రతి ఒక్కరు ఆర్థిక లావాదేవీలపై, నగదు రహిత లావాదేవీలపై అవగాహన ఏర్పర్చుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంత రైతులు, ప్రజల ఆర్థిక, జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు సహకార బ్యాంక్, సంఘాల ద్వారా అందిస్తున్న ఋణాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కెడిసిసి బ్యాంక్ మంథని మేనేజర్ కె. ఉదయశ్రీ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు పెరిగి పోతున్నందున ఏటిఎం పిన్ నెంబర్లు, ఓటీపీ పాస్వర్డ్ ఇతరులతో పంచుకోరాదని, ఎటిఎం కార్డు పిన్ నంబర్లు తరుచుగా మార్చుకోవాలని సూచించారు. సహకార బ్యాంక్ ద్వారా పాడి పశువులు, గొర్రెలు, పండ్లు, ఆయిల్ ఫాం తోటల పెంపకం, పాలీహౌస్లు, పవర్ టిల్లర్స్, గోదాంలకు, ట్రాక్టర్స్, హర్వేస్టర్లు, గోల్డ్ లోన్స్, స్వయం సహాయక సంఘాలకు, గృహ నిర్మాణాలు, కొనుగోళ్లకు, వ్యాపారస్తులకు, ఉద్యోగస్తులకు వ్యక్తిగత, విదేశీ విద్యా, మార్టిగేజ్, ఎస్ హెచ్ జి, జె ఎల్ జి, ఇళ్ల రిపేరుకు, ఇంటిరియర్ డెకరేషన్స్ కు, పిఎంఇజిపి, కార్పొరేషన్ ఋణాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఫిక్స్ డ్ డిపాజిట్లపై సాధారణ పౌరులకు 7.60శాతం , సీనియర్ సిటిజన్స్ కు 8.10శాతం వడ్డీ కల్పిస్తున్నామని, సాధారణ పౌరులకు కుమ్యులేటివ్ ఇంట్రెస్ట్ తో కలిపి 7.82 శాతం, సీనియర్ సిటిజన్స్ కు 8.35 శాతం కల్పిస్తున్నామని తెలిపారు. అంతేగాకుండా బ్యాంక్ లాకర్ సదుపాయం ఉందని తెలిపారు. అలాగే సహకార బ్యాంక్ ద్వారా అందిస్తున్న యూపిఐ, ఐఎంపిఎస్, గూగుల్ పే, ఫోన్ పే, ఆన్లైన్ సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్యాంక్ యందు ఖాతా కలిగిన ప్రతి ఒక్క ఖాతాదారుడు తమ ఈ ఆధార్ బ్యాంక్ లో సమర్పించి కె వైసి చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బ్యాంక్ డిఈ దిలీప్, అసిస్టెంట్ మేనేజర్లు పోతరాజు సతీష్, బూడిద వసంత, సిబ్బంది యం.మహేందర్, అమరేందర్, కె.రమేష్, నాయకులు చాట్లపల్లి సంతోష్, ఎడ్ల శ్రావణ్, సవాయి గణేష్, కన్నూరి సుదర్శన్, రేపాక శంకర్, పెద్ద సంఖ్యలో బ్యాంకు ఖాతాదారులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయి పర్యటన భవిష్యత్ లో ఉపయోగపడుతుంది.

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి: కేంద్ర ప్రభుత్వ సెక్షన్ అధికారులు ప్రభుత్వ పథకాల అమలుపై గ్రామస్థాయి పర్యటన ఉద్యోగ జీవితంలో ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.

జిల్లాకు 10 రోజుల పర్యటకు విచ్చేసిన ఆరుగురు సభ్యులు గల కేంద్ర సెక్షన్ అధికారుల బృందం కాటారం, రేగొండ మండలాల్లో పర్యటించి ప్రభుత్వ పాఠశాలలు, అంగన్ వాడి కేంద్రాలు, మహిళా స్వయం సహాయక సంఘాలు, పార్కులు, డంపింగ్ యార్డులు తదితర పథకాలను పరిశీలించామని తెలిపారు. పర్యటన పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం ఐడిఓసి కార్యాలయంలో సెక్షన్ అధికారులతో జిల్లా కలెక్టర్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుత గత నెల 26 వ తేదీ నుండి డిసెంబర్ 2వ తేదీ వరకు అధికారులు జిల్లాలోని కాటారం మండలంలోని గంగారం, నస్తూరు పల్లి, రేగొండ మండలంలోని రంగయ్య పల్లి, నారాయణపూర్ గ్రామాల్లో పర్యటించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా క్షేత్ర స్థాయి పర్యటన లో గమనించిన అంశాలు, పర్యటన ఎలా ఉంది, ఏమేమి అంశాలు గమనించారని అడిగి తెలుసుకుని వారి నుండి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కేజిబివి పాఠశాల్లో విద్యార్థుల తో భోజనం చేశామని బావుందని తెలిపారు. మారుమూల గ్రామలున్న మన జిల్లాలో కేంద్ర అధికారుల బృందం పర్యటించి ప్రజల జీవన స్థితిగతులు, ఆర్థిక అంశాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంపొందించుకోవడం జరిగిందని తెలిపారు. 72 శాతం అటవీ భూములున్న ఈ జిల్లాలో పంటల సాగు, ప్రభుత్వ పథకాలపై పరిశీలనపై అవగాహన పొందడం ఉద్యోగి భావి జీవితానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. వివిధ రాష్ట్రాలకు చెందిన అధికారుల బృందం జిల్లాకు పర్యటనకు రావడం చాలా సంతోషమని తెలిపారు. డంపింగ్ యార్డులు గ్రామాలకు దూరంగా ఉన్నాయని, దాని వల్ల వ్యర్థాలు సేకరణలు కొన్ని ఇబ్బందులు వస్తున్నాయని గమనించినట్లు తెలిపారు. ప్రభుత్వ భూమి లభించని కారణంగా గ్రామాలకు దూరంగా డంపింగ్ యార్డులు ఏర్పాటు చేయాల్సి వచ్చిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారుల బృందానికి బెస్ట్ విషెస్ తెలిపారు. జిల్లా పర్యటన ఎంతో సంతృప్తినిచ్చిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలో తెలుసుకునే అవకాశం కలిగిందని, జిల్లా యంత్రాంగం సహకారం పట్ల హర్షం వ్యక్తం చేశారు. క్షేత్ర స్థాయి పర్యటనలో ప్రజలు పథకాల గురించి తెలిపారని అధికారుల బృందం తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, డిపిఓ నారాయణరావు, ఆర్డిఓ మంగిలాల్ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బైక్ చోరీ కేసులో ఏడాది జైలు శిక్ష..

కమ్మర్ పల్లి: ద్విచక్ర వాహనం చోరీ కేసులో ఒక వ్యక్తికి ఒక సంవత్సరం జైలు శిక్ష విధిస్తూ ఆర్మూర్ ప్రథమ శ్రేణి మెజిస్ట్రేట్ దీప్తి మంగళవారం తీర్పుని విలువరించినట్లు కమ్మర్ పల్లి ఎస్ఐ అనిల్ రెడ్డి తెలిపారు. మండలంలోని చౌట్ పల్లి గ్రామానికి చెందిన సమర గంగా జమున బైక్ చోరీ జరిగిందని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామన్నారు. దర్యాప్తులో భాగంగా మెట్ పల్లి మండలం వెల్లుల్ల గ్రామానికి చెందిన బోదాసు మహేష్ ను అరెస్టు చేసి విచారణ అనంతరం కోర్టులో పోలీసులు అభియోగ పత్రం దాఖలుచేసినట్లు తెలిపారు. కేసులో పూర్వపరాలను పరిశీలించిన ఆర్మూర్ ప్రథమ శ్రేణి మెజిస్ట్రేట్ దీప్తి నిందితుడికి ఒక సంవత్సరం జైలు శిక్ష విధిస్తూ తీర్పుని విలువరించినట్లు తెలిపారు. కోర్టులో సాక్షాలను ప్రవేశపెట్టడంలో కీలక పాత్ర పోషించిన కోర్టు కానిస్టేబుల్ లు రామారావు, ఎస్ఐ జి.అనిల్ రెడ్డి అభినందించారు.

# రైతు భరోసాపై ఆంక్షలు

హైదరాబాద్: తెలంగాణలో తాము అధికారంలోకి రాగానే రైతులకు ఇస్తున్న రైతుబంధు సాయాన్ని రైతు భరోసా కింద పంటకు రూ.7 వేల చొప్పున చెల్లిస్తామని టీపీసీసీ చీఫ్‌గా రేవంత్‌రెడ్డి 2023లో ప్రకటించారు. ఏడాది గడిచినా అమలు కాలేదుతెలంగాణలో 2018 నుంచి అప్పటి బీఆర్ఎస్ సర్కార్ రైతులకు రైతుంబంధు పేరుతో పెట్టుబడి సాయం అందించింది. పరిమితితో సంబంధం లేకుండా బీఆర్ఎస్ సర్కార్.. రైతులకు ఎకరాకు రూ.5 వేల చొప్పున పెట్టుబడి అందించింది. గత రబీలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కొంత మందికి పెట్టుబడి అందించింది. అయితే గడిచిన ఖరీఫ్ నుంచి రైతులకు పెట్టుబడి అందడం లేదు. పెట్టుబడి సాయంపై పరిమితి విధించాలని రేవంత్ సర్కార్ భావించింది. ఈమేరకు మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటుచేసి రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించింది. ఖరీఫ్ కాలం పూర్తయినా రైతు భరోసా ఎవరికి ఇవ్వాలో స్పష్టత రాలేదు. ఈ క్రమంలో ఖరీఫ్ పెట్టుబడి లేకుండానే సాగింది. ఇక ఇప్పుడు రబీ సీజన్ మొదలైంది. ఈనేపథ్యంలో రైతులకు పెట్టుబడి సాయం అందించక తప్పని పరిస్థితి నెలకొంది. ఒకవైపు విపక్షాలు రైతుబంధు ఎత్తివేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని ఆరోపిస్తున్నాయి. మరోవైపు సంక్రాంతి తర్వాత పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలి అనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ఈ తరుణంలో సీఎం రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. రబీ పంటలకు అందించాల్సిన రైతు భరోసా డబ్బులను సంక్రాంతి పండుగ తర్వాత రైతుల ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారురైతు భరోసాపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో ఏరాపటు చేసిన కేబినెట్ సభ్ కమిటీ ఇప్పటికే నివేదిక ఇచ్చింది. ఈ నేపథ్యంలో రైతు భరోసా ఎవరికి ఇవ్వాలనే అంశంపై త్వరలోనే విధి విధానాలు ఖరారు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. డిసెంబర్ 9 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో రైతు భరోసా ఎవరెవరికి ఇవ్వాలనే అంశంపై చర్చించి.. విధి విధానాలు ప్రకటించే అవకాశం ఉంది. ఆ తర్వాతే రుణ మాఫీ లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తారని సమాచారంఇదిలా ఉంటే.. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరు రూ.21 వేల కోట్ల రుణాలు మాఫీ చేసింది. రూ.2 లక్షల లోపురుణాలు మాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింది. గత ఆగస్టు 15 నాటికి రూ.18 వేల కోట్లు మాఫీ చేసింది. తాజాగా నాలుగో విడతలో మరో రూ.3 వేల కోటుల మాఫీ చేసింది. ఈ నేపథ్యంలోనే రైతు భరోసా చెల్లింపు జాప్యం జరిగింది.రైతు భరోసా చెల్లింపు ఆలస్యంపై రైతుల అసంతృప్తితో ఉన్నారు. ధాన్యానికి రూ.500 బోనస్ కూడా సన్న వడ్లకే ఇస్తున్నారు. దీంతో త్వరలో జరిగే పంచాయతీ ఎన్నికలపై ప్రభావం చూసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే సీఎం రేవంత్‌రెడ్డి సంక్రాంతి తర్వాత నుంచి రైతు భరోసా డబ్బులు చెల్లించాలని నిర్ణయించారు. ఇందుకు రూ.9 వేల కోట్లు అవసరమవుతాయని భావిస్తున్నారు.

# సై అంటే సై అంటున్న టీపీసీసీ బాస్

హైదరాబాద్: కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చేపట్టిన సంక్షేమ పథకాలను మరచి, తెలంగాణ బీజేపీ చార్జిషీట్ ప్రకటించిందని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. హైదరాబాద్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. తమ ఏడాది కాలం పాలనపై, అలాగే కేంద్రంలో బీజేపీ పదేళ్ల పాలనపై తాము చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.ఏడాది కాలవ్యవధిలోనే రాష్ట్ర అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ కు దక్కుతుందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ దేశ వ్యాప్తంగా చీకటి పాలన సాగిస్తుందని, తాము చేసే సవాళ్లు స్వీకరించే సత్తా బీజేపీ నేతలకు ఉందా అంటూ మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు.ఎన్నికలకు ముందు నల్లధనాన్ని తీసుకువచ్చి ప్రతి అకౌంట్ కు రూ.15 లక్షల రూపాయలు జమ చేస్తామని హామీ ఇచ్చారని, అంతే కాకుండా 100 రోజుల్లో అన్ని రకాల ధరలు తగ్గిస్తామని హామీ ఇచ్చి, నేడు ఆ హామీలను తుంగలో తొక్కిన ఘనత బీజేపీకే దక్కుతుందని తెలిపారు. దేశంలో 411 మంది ఎమ్మెల్యేలను వివిధ పార్టీల నుండి బీజేపీలోకి మార్చారని, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి చేరికలపై మాట్లాడే అర్హత బీజేపీకి లేదన్నారు.మతతత్వ రాజకీయాలు చేస్తూ పార్టీలను చీలిస్తూ రాజకీయ పబ్బం గడుపుతున్న బీజేపీ సుద్దపూస మాటలు మాట్లాడుతుందని ఎద్దేవా చేశారు. ఏడాదిలో తాము ఏమి చేసామో చెప్పేందుకు తాము సిద్ధమని, కానీ 11 ఏళ్లలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఏమి చేసిందో చెప్పేందుకు బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ కిషన్ రెడ్డికి సవాల్ విసిరారు.తెలంగాణలో బీజేపీ పూర్తిగా ప్రజల విశ్వాసాన్ని కోల్పోవడంతో కొత్తగా చార్జిషీట్ అంటూ బీజేపీ కొత్త రాజకీయాలకు తెర తీసిందని ఆయన విమర్శించారు. తెలంగాణలో బీఆర్ఎస్ తో బీజేపీ అంట కాగుతుండడంతో స్వయాన ప్రధాని మోడీ చివాట్లు పెట్టడంతో తెలంగాణ బిజెపి నేతలకు అర్థం కాని పరిస్థితి ఉందని, అందుకే వారు చార్జిషీట్ అంటూ హడావుడి చేస్తున్నారన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కవల పిల్లలని ఎన్నోసార్లు అది రుజువైందన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ తో మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్న మాట వాస్తవం కాదా అంటూ కిషన్ రెడ్డిని మహేష్ గౌడ్ ప్రశ్నించారు. 2014 నుండి 24 వరకు పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలు ఎన్నిసార్లు పెంచారో చెప్పాలని, లేకుంటే ప్రజల ముందే చర్చకు తాను సిద్ధమంటూ మహేష్ గౌడ్ మరోమారు సీరియస్ కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి రాగానే పెండింగ్ ఉద్యోగాలను భర్తీ చేసిందని, గృహజ్యోతి రుణమాఫీ, మహిళలకు ఫ్రీ బస్సు ఇలాంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టినా కూడా బీజేపీ నేతలకు కనిపించని పరిస్థితి ఉందన్నారు. అసలు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణకు ఏం చేసిందో చర్చించడానికి సిద్ధంగా ఉంటే, కాంగ్రెస్ పార్టీ తరపున తాను చర్చకు వచ్చేందుకు రెడీ అంటూ మహేష్ గౌడ్ సవాల్ విసిరారు. మరి మహేష్ గౌడ్ కామెంట్స్ కి బీజేపీ ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.

# కేటీఆర్ విరామం బ్రేక్ వెనుకేంటీ..

హైదరాబాద్: కేటీఆర్ రాజకీయాలకు విరామం ప్రకటడం చర్చనీయాంశంగా మారింది. ఆయన అంత సడన్‌గా బ్రేక్ తీసుకోవడంపై పార్టీలో పెద్ద చర్చే జరుగుతుంది.. రాజకీయాలకు తాత్కాలిక విరామం ప్రకటించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఈ విషయాన్ని ఆయనే ఎక్స్ వేదికగా ప్రకటించారు. వెల్‌నెస్ రిట్రీట్ కోసం కొన్ని రోజులు వెళ్తున్నానంటూ స్పష్టంచేశారు కేటీఆర్. రాజకీయ ప్రత్యర్థులు తనను.. ఎక్కువగా మిస్ కారనే అనుకుంటున్నానంటూ చెణుకులు కూడా విసిరారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి తర్వాత మజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫాం హౌస్‌కు పరిమితమైతే.. పార్టీ వ్యవహారాలు, కార్యక్రమాలన్నీ మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావులే చక్కబెడుతున్నారు.గులాబీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అటు పార్టీలో ఇటు ప్రభుత్వంలో నెంబరు టూగా కేటీఆర్ చక్రం తిప్పారు. నెక్ట్స్ సీఎంగా పార్టీలోని భజనపరులు ఆయన్ని ఫోకస్ చేసుకున్నారు. కేసీఆర్ కూడా తన తనయుడికే ప్రాధాన్యత ఇచ్చారు. అప్పుడు కేసీఆర్ అప్పగించిన బాధ్యతలు నిర్వర్తించుకుంటూ వచ్చిన హరీష్‌రావు.. ఇప్పుడు పార్టీపై గ్రిప్ కోసం స్పీడ్ పెంచుతున్నారు. వ్యూహాత్మకంగా అడుగులు వేస్తూ పార్టీలో కేటీఆర్‌కి చెక్ పెట్టడానికి చూస్తున్నారంట. దాంతో అలెర్ట్ అయిన కేటీఆర్ తానే నెంబర్ టూ అనిపించుకోవడానికి హడావుడి మొదలు పెట్టినట్లు కనిపించారు.పదేళ్లు సీఎంగా పనిచేసిన కేసీఆర్ తిరిగి పోరుబాట పట్టలేరని. ప్రస్తుతమున్న పరిస్థితుల్లో వయస్సు, ఆరోగ్యం కూడా కేసీఆర్‌కు సహకరించవన్న సంగతి హరీష్‌రావుకి తెలియని సంగతి కాదంటున్నారు. అటు కేటీఆర్‌ను చూస్తే కేసీఆర్ తరహాలో రాజకీయం చేయలేరు. హరీష్ స్టైల్లో దూకుడు ప్రదర్శించలేరన్న టాక్ ఉంది. అందుకే ప్రతిపక్షంలో ఉండే ఈ అయిదేళ్లు అటు క్యాడర్ ఇటు ప్రజలలో తన ఇమేజ్ మరింతపెంచుకునే దిశగా హరీష్ అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తున్నారు. అది గమనించారో ఏమో కేటీఆర్ అలెర్ట్ అయ్యే ప్రయత్నాలు చేశారు. ఈ మధ్య ఆయన బయటకు వస్తే భజనపరులు సీఎం, సీఎం అంటూ స్లోగన్స్‌తో హోరెత్తిస్తున్నారు. అదంతా అరెంజ్డ్ డ్రామానే అని ఫ్యూచర్‌లో పార్టీకి తానే దిక్కని చెప్పుకోవడానికి కేటీఆరే ఆ మెలో డ్రామా నడిపిస్తున్నారన్న వాదన వినిపించింది. అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ మనుగడ ఏంటో ఆ పార్టీ నేతలకే అంతుపట్టడం లేదు. మరిలాంటి పరిస్థితుల్లో కేటీఆర్ సీఎం ఆశలపై సెటైర్లు వినిపిస్తున్న తరుణంలో ఆయన సడన్‌గా రాజకీయాలపైనే విరక్తి ప్రకటించడం హాట్ టాపిక్‌గా మారింది.కేటీఆర్ అలిగారని అందుకే అందుకే పార్టీకి సెలవు పెట్టారంటున్నారు. సభలు, సమావేశాల్లో సీఎం సీఎం అంటూ ఫ్యూచర్ లీడర్ తానే అంటూ అనుచరులతో నినాదాలు చేయించుకుంటున్నారు కేటీఆర్.. తాజాగా పార్టీ ఆఫీసుకి వచ్చినప్పుడు కూడా పెద్దపెద్ద గజమాలలతో హడావుడి చేశారు. కాంగ్రెస్ సర్కార్ ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా.. వచ్చే వారమంతా సంబరాలు జరగనున్నాయి. వాటిపై కౌంటర్ ఇవ్వాల్సిన టైమ్‌లో కేటీఆర్ అస్త్ర సన్యాసం చేశారు. ఆయన సడన్‌గా పొలిటికల్ బ్రేక్ తీసుకోవడం వెనుక పెద్దకారణం ఉంది. ఒకవైపు బావ హరీష్‌రావుతో పార్టీలో ఆధిపత్య పోరుతో సతమతమవుతుంటే.. చెల్లెలు ఎమ్మెల్సీ కవిత కూడా పొలిటికల్‌గా రీ యాక్టివ్ అవుతుండటం కేటీఆర్‌కు నచ్చడం లేదంట. గత పది రోజులుగా యాక్టివ్ అయిన కేటీఆర్ చెల్లెలు కవిత తన జాగృతి టీమ్‌ని గాడిలో పెడుతున్నారు. నెలల తరబడి లిక్కర్ స్కామ్ కేసులోలో జైలు జీవితం గడిపి బెయిల్ వచ్చాక రెండు నెలల పాటు ఇంటికే పరిమితమైన కవిత. ఇక రాజకీయాలకు దూరంగా ఉంటారని అప్పట్లో ప్రచారం జరిగింది. జైల్లో అనారోగ్య సమస్యలకు గురైన ఆమె ఇక పొలిటిక్స్‌లో కనిపించరనుకుంటున్న టైంలో సడన్‌గా యాక్టివ్ అయ్యారు.కవిత రీఎంట్రీపై కేటీఆర్ ఆగ్రహంతో ఉన్నారంట. కవిత మళ్లీ రాజకీయాల్లోకి రావడానికి వీల్లేదంటూ పంతం పట్టిన కేటీఆర్ .. అదే విషయమై తండ్రి కేసీఆర్ తోనూ గొడవ పడ్డారంట .. అయితే కేటీఆర్ మాటలను కేసీఆర్ పట్టించుకోలేదంటున్నారు. మరోవైపు అన్న మాటలను కవిత కూడా లెక్కచేయడం లేదంట. అలా ఫ్యామిలీలో తన మాట చెల్లుబాటు కాకపోవడంతో అలిగిన కేటీఆర్‌కు సడన్‌గా కేరళలో ప్రకృతి వైద్యం గుర్తుకొచ్చిందంటున్నారు.తన మాట చెల్లనప్పుడు కేటీఆర్ అలగడం మామూలే అని ఆయన సన్నిహితులు చెప్తున్నారు.. ఎన్నికల ముందు కూడా తాను కోరిన వారికి టికెట్లు ఇవ్వనందుకు అలిగి యూఎస్ వెళ్లిన విషయం గుర్తు చేస్తున్నారు.ఇక ఎన్నికల తర్వాత కేటీఆర్‌ను గ్రేటర్ పార్టీకి పరిమితమవ్వమని, జిల్లాల్లో బీఆర్ఎస్ బాధ్యతలు హరీష్ రావు చూసుకుంటారని కేసీఆర్ చెప్పారంట. అప్పుడు కూడా కేటీఆర్ అలిగి తండ్రి ఫాం హౌస్ నుంచి వెళ్లిపోయారంట.చెల్లి విషయంలో కేటీఆర్ అలకేంటో కాని..లగచర్లలో మళ్లీ భూసేకరణ నోటిఫికేషన్ వచ్చిన సమయంలో ఆయన ఎలా వెళ్లిపోతారన్న చర్చ పార్టీలో జరుగుతుంది. కొన్ని రోజుల పాటు ఎవరికీ అందుబాటులో ఉండననే మినింగ్ వచ్చేలా కేటీఆర్ పెట్టిన ట్వీట్‌పై టీఆర్ఎస్ భవన్లో పెద్ద చర్చే జరుగుతుందిప్పుడు. వెల్‌నెస్ ట్రీట్‌మెంట్‌కి వెళ్తే రాజకీయాలల్లో బ్రేక్ తీసుకోవడమేంటని గులాబీ శ్రేణులు చర్చించుకుంటున్నాయి. మొత్తానికి ఎప్పుడూ సైలెంట్‌గా అలిగే కేటీఆర్.. ఇప్పుడు ట్వీట్ పెట్టి మరీ తన రిటైర్‌మెంట్ ప్రకటించి శ్రేణులకు మంచి షాకే ఇచ్చారు.

# తెలంగాణలో తగ్గిన నిరుద్యోగం...

హైదరాబాద్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి ప్రజలు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని కోరుకున్నదే నీళ్లు, నిధులు, నియామకాల కోసం. ఉమ్మడి రాష్ట్రంలో నీళ్లు, నిధులతో పాటు నియామకాల్లో అన్యాయం జరుగుతోందని నిరుద్యోగులు ఆందోళన చెందేవారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే ఉద్యోగాలు వస్తాయని ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఈ క్రమంలో ఎన్నో ఉద్యమాలు, ప్రాణత్యాగాలు చేసి తెలంగాణను సాధించుకున్నారు. 2014లో సోనియా గాంధీ ప్రత్యేక తెలంగాణకు అనుమతి ఇవ్వగా? ఉద్యమ పార్టీగా టిఆర్ఎస్ ఇప్పటి బీఆర్ఎస్ భారీ మెజార్టీతో అధికారంలోకి వచ్చింది.అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంటికి ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని తుంగలో తొక్కడమే కాకుండా తాను ఆ మాటే అనలేదని ఇంటికో ఉద్యోగం అసలు సాధ్యమయ్యే ముచ్చట కాదని మాట మార్చారు. కేసీఆర్ మాటలతో నిరుద్యోగుల ఆశలన్నీ ఆవిరైపోయాయి. 2014 నుండి 2018 వరకు ఉద్యోగ నియామకాల కోసం వేచి చూసి నిరుద్యోగులు నిరాశ చెందారు. అయినప్పటికీ 2018లో మరోసారి టీఆర్ఎస్ కు అధికారమిచ్చి ఉద్యోగాల కోసం ఎదురుచూశారు.అయినప్పటికీ ప్రభుత్వం తీరులో మార్పు రాలేదు.పదేళ్లలో ఒక్కసారి కూడా గ్రూప్-1 పరీక్షను నిర్వహించకుండా అసమర్థ పాలనతో బీఆర్ఎస్ చరిత్రలో నిలిచి పోయింది.పక్క రాష్ట్రాల్లో మూడు నాలుగు డీఎస్సీలు నిర్వహిస్తే తెలంగాణలో కేవలం ఒకే ఒక్క డీఎస్సీ నిర్వహించారు. మరోవైపు పేపర్ లీకేజీలు నిరుద్యోగులను తీవ్ర ఆగ్రహానికి, ఆందోళనకు గురి చేశాయి. ఈ క్రమంలో బీఆర్ఎస్ ను గద్దె దింపాలని నిరుద్యోగులు నిర్ణయించుకున్నారు.తన కుటుంబంలోనివ్యక్తులందరికీ ఉద్యోగాలు ఇచ్చిన కేసీఆర్ నిరుద్యోగులను పట్టించుకోకపోవడంతో మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో గద్దె దింపి తమ అసహనాన్ని వ్యక్తం చేశారు. అదే సమయంలో జాబ్ క్యాలెండర్, ఉద్యోగ నోటిఫికేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు హామీలు ఇచ్చింది.దీంతో నిరుద్యోగులు కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టారు.ఎన్నికల్లో ముందుండి నడిపించి కాంగ్రెస్ పార్టీని విజయ తీరానికి చేర్చారు. అధికారంలో వచ్చిన ఏడాదిలోనే కాంగ్రెస్ పార్టీ ఉద్యోగ నియామకాలు చేపట్టడంతో పాటు,గత ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలకు ఎలాంటి అవకతవకలు జరగకుండా వీలైనంత త్వరగా జాయినింగ్ లెటర్లు ఇచ్చింది.మరోవైపు ప్రైవేట్ సెక్టార్ లోను ఉద్యోగ అవకాశాలు పెంచుతోంది.తాజాగా వచ్చిన ఓ నివేదిక ప్రకారం ఆరు నెలలోనే రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుముఖం పట్టింది. చదువుకుంటున్న 15 నుండి 29 ఏళ్ల యువతలో నిరుద్యోగం తగ్గుముఖం పట్టినట్టు నివేదిక చెబుతోంది. గత ఏడాది జూలై సెప్టెంబర్ తో పోలిస్తే నిరుద్యోగ రేటు 22.9శాతం నుండి 18.1 శాతానికి తగ్గినట్టు జాతీయ కార్మిక బలగం త్రైమాసిక నివేదికలో వెల్లడైంది. ఆరు నెలలుగా ఉద్యోగ అవకా శాలు పెరగడంతో యువతకు ఉపాధికి లభిస్తోందని నివేదిక పేర్కొంది. అన్ని వయసుల వారిని పరిగణంలోకి తీసుకుంటే ఉద్యోగ రేటు 6.6% ఉందని నివేదిక పేర్కొంది. దక్షిణాది రాష్ట్రాలతో పోలిస్తే సగటు నిరుద్యోగ రేటులో కేరళ 10.1%తో ముందు వరుసలో ఉండగా. ఆంధ్రప్రదేశ్ 7.3%తో రెండో స్థానంలో ఉంది. ఇక తెలంగాణ 10వ స్థానంలో ఉంది.ప్రజాప్రభుత్వం సరైన నిర్ణయాలు తీసుకుంటూ ఇదే విధంగా పాలన కొనసాగిస్తే వచ్చే ఐదేళ్లలో రాష్ట్రంలో నిరుద్యోగం మరింత తగ్గే అవకాశాలు ఉన్నాయి.దీంతో నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేరే అవకాశం ఉంది.

# 33 ఏళ్ల తర్వాత పోలీసుల ప్రతీకారం

వరంగల్: ములుగు జిల్లా చల్పాక ఫారెస్ట్ ఏరియాలో జరిగిన ఎన్ కౌంటర్ లో 7గురు మావోయిస్టులు హతమయ్యారు. 33 ఏళ్ల క్రితం మావోయిస్టుల దాడిలో ఈ ప్రాంతంలోనే 7గురు పోలీసులు మరణించారు. సరిగ్గా ఇప్పుడు ఏడుగురు మావోలు ఎన్ కౌంటర్ లో మరణించడంతో.... పోలీసులు రివేంజ్ తీసుకున్నారనే చర్చ జరుగుతోంది.ములుగు జిల్లా చల్పాక ఎన్ కౌంటర్ తో పోలీసులు మావోయిస్టులపై రివేంజ్ తీర్చుకున్నారా? అంటే అవుననే చర్చ జరుగుతోంది. 33 ఏళ్ల కిందట మావోయిస్టులు మందు పాతర పేల్చడం.. అందులో ఏడుగురు పోలీస్ సిబ్బంది ప్రాణాలు కోల్పోవడం.. ఇప్పుడు సేమ్ అదే తీరుగా పోలీసులు ఏడుగురు మావోయిస్టులను ఎన్ కౌంటర్ చేయడం.. ఈ రెండు ఘటనల స్పాట్ కూడా చల్పాక ఫారెస్ట్ ఏరియానే కావడంతో ప్రతీకార దాడుల చర్చ నడుస్తోంది. మందు పాతర పెట్టి పోలీస్ జీపును పేల్చేసిన ఘటన అప్పట్లో తీవ్ర కలకలం రేపగా.. ఇప్పుడు అదే ప్రాంతంలో ఏడుగురు మావోలు ఎన్ కౌంటర్ కావడం ఉమ్మడి వరంగల్ జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది. ఇటీవల కూడా ములుగు జిల్లా వాజేడు మండలంలో ఇద్దరు యువకులను ఇన్ ఫార్మర్ నెపంతో మావోయిస్టులు నరికి చంపగా, కొంతకాలంగా ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్న పోలీసులు రివేంజ్ దాడులు మొదలు పెట్టారనే ప్రచారం జరుగుతోంది.ములుగు జిల్లా చల్పాక ఫారెస్ట్ ఏరియా సమీపంలో 1991, జూన్ 12వ తేదీన దారుణ ఘటన చోటుచేసుకుంది. రాజీవ్ గాంధీ హత్య అనంతరం జరిగిన లోక్ సభ ఎన్నికల సమయంలోనే ఈ ఘటన జరిగింది. లోక్ సభ ఎన్నికల కోసం చల్పాక వద్ద పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయగా.. జూన్ 12న ఇక్కడ పోలింగ్ జరగాల్సి ఉంది. కాగా అప్పటికే రాష్ట్రంలో మావోయిస్టుల ప్రాబల్యం ఎక్కువగా ఉండగా, చల్పాక పోలింగ్ కేంద్రంలోని బ్యాలెట్ బాక్స్ లో మావోయిస్టులు సిరా పోశారు. అనంతరం పోలీసులకు సమాచారం అందేలా చేసి, వారిని గ్రామానికి రప్పించే ప్రయత్నం చేశారు. దీంతో అప్పటి ఏటూరు నాగారం సీఐ సంతోష్ కుమార్, ఎస్సై కిషోర్ కుమార్, మరో ఐదుగురు సీఆర్పీఎఫ్ సిబ్బంది జీపులో చల్పాక గ్రామానికి బయలు దేరారు. అప్పటికే తమ పథకంలో భాగంగా పోలీసులు వచ్చే మార్గంలో మావోయిస్టులు భారీ మందు పాతర అమర్చారు. అనంతరం పోలీసు జీపు ఆ మార్గంలో స్పాట్ కు చేరుకోగానే మావోయిస్టులు మందు పాతర పేల్చేశారు. దీంతో ఏటూరు నాగారం సీఐ సంతోష్ కుమార్, ఎస్సై కిషోర్ కుమార్, ఐదుగురు సీఆర్పీఎఫ్ పోలీసులు ప్రాణాలు కోల్పోయారు. మొత్తంగా ఏడుగురు పోలీస్ సిబ్బంది ప్రాణాలు కోల్పోగా.. ఈ ఘటన అప్పట్లో దేశ వ్యాప్తంగా కలకలం సృష్టించింది.1991 జూన్ 12న మందు పాతర పేలి ఏడుగురు పోలీసులు మృత్యువాత పడిన ఘటన జరిగి.. 33 ఏళ్లు పూర్తయ్యింది. ఇప్పుడు అదే చల్పాక సమీపంలో మావోయిస్టులు, పోలీసుల మధ్య ఎన్ కౌంటర్ జరగగా.. ఈసారి ఏడుగురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. అందులో మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్సం మంగు అలియాస్ భద్రు అలియాస్ పాపన్న, జిల్లా కమిటీ సభ్యుడు ఏగోలపు మల్లయ్య అలియాస్ మధు అలియాస్ కోటి, ఏరియా కమిటీ సభ్యులు ముస్సాకి కరుణాకర్ అలియాస్ దేవల్, జమున, జైసింగ్, కిషోర్, కామేష్ హతమైన విషయం తెలిసిందే. దీంతో అప్పుడు ఏడుగురు పోలీసులు, ఇప్పుడు ఏడుగురు మావోయిస్టులు హతమవడం.. రెండు ఘటనల స్పాట్ కూడా చల్పాక ఫారెస్ట్ ఏరియానే కావడంతో పోలీసులు నాటి ఘటనకు రివేంజ్ తీర్చుకున్నారనే చర్చ జరుగుతోంది.

# ప్రభుత్వ మైనార్టీ, గురుకులాల విద్యార్థుల సమస్యలపై పోరాడుతాం...

## బిఆర్ఎస్వి టౌన్ ప్రెసిడెంట్ కొమ్ము నరేష్..

జమ్మికుంట: సోమవారం రోజున బిఆర్ఎస్వి పోరుబాట కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట టౌన్ ప్రెసిడెంట్ కొమ్ము నరేష్, ఆధ్వర్యంలో ఇందిరానగర్ మైనార్టీ బాలికల పాఠశాలను సందర్శించారు, విద్యార్థులను వారి యొక్క సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు, మెరుగైన పోషక విలువలు గల ఆహారాన్ని అందిస్తున్నారా లేదా అని బాలికలను అడిగారు అనంతరం ఉపాధ్యాయులను సందర్శించి పిల్లలకు ఇవ్వాల్సిన నాణ్యమైన ఆహారం నీటి వసతులను, టాయిలెట్ల శుభ్రతపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఏదైనా సమస్యలు ఎదురైతే హెల్ప్ లైన్ నెంబర్ 8522044336 గల ఫోన్ నెంబర్ కు ఫోన్ చేయాలని వివరించారు, అనంతరం విలేకరుల సమావేశంలో కొమ్ము నరేష్ మాట్లాడుతూ, గురుకులాల పోరుబాటపై జిల్లాలోని అన్ని నియోజకవర్గాల మండలాల లోని అన్ని గురుకుల పాఠశాలలను సందర్శించి వారి సమస్యలు అడిగి తెలుసుకుంటామని, కెసిఆర్, కేటీఆర్, ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గురుకులాల పోరుబాటపై కమిటీ వేసిందని, రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్, జిల్లా కోఆర్డినేటర్ పొన్నం



అనిల్, నియోజకవర్గ శాసనసభ సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, ఆదేశాల మేరకు గురుకులాలను సందర్శించి, విద్యార్థుల సమస్యపై పోరాడుతామని అన్నారు,ఈ కార్యక్రమంలో కొమ్ము నరేష్ తో పాటు విద్యార్థి నాయకులు నల్లగాషా హరీష్, పాతకాల అజయ్, ఎండి రెహమాన్, రేణిగుంట్ల ప్రవీణ్, అఖిల్ మరియు ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ పొన్నగంటి శ్రీలత, శిరీష, వార్డు అధ్యక్షులు ఎండి సలీం, పానికారి రమేష్, వీరేశం తదితరులు పాల్గొన్నారు....

# ప్రకృతి ని రేపటి తరాల కోసం కాపాడుదాం

## జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

జగిత్యాల డిసెంబర్ 03: ప్రకృతిలో మనం బాధ్యతగా ఉంటే ప్రకృతి మమ్మల్ని బాగా చూసుకుంటుందని..

మనిషికి మాత్రమే సొంతం అనుకుంటే మిగిలిన జీవరాసులకూ సమాన హక్కు ఉన్న ప్రకృతిని మనిషి మాత్రమే వాడుకుంటే మనిషి మనుగడకే ప్రమాదం అవుతుందని, ప్రకృతిని ప్రేమిస్తూ.. పర్యావరణాన్ని రక్షిస్తూ.. ముందుకు సాగితే, ప్రకృతి మన భవిష్యత్ తరాలకు సాయం చేస్తుందని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు..ప్రపంచ పర్యవరణ పరిరక్షణ వరోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసెస్ కాంప్లెక్స్ లో సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్, అడిషనల్ కలెక్టర్లు బిఎస్. లత (రెవెన్యూ),గౌతంరెడ్డి లోకల్ బాడీ జగిత్యాల, కోరుట్ల,మెట్ పల్లి ఆర్డీవోలు, జిల్లా అధికారుల అధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ వారోత్సవం గురించిన ప్రతిజ్ఞ చేశారు.. .మన పర్యావరణం, పరిశుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన ప్రపంచం అవసరమని అర్థం చేసుకోవడం సకల జీవరాశుల శ్రేయస్సు కోసం, అవసరమైన చర్యలను అనుసరిస్తానని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తామని, పునర్వినియోగం, రీసైక్లింగ్ ను ప్రోత్సహిస్తూ, నీటిని జాగ్రత్తగా, పొదుపుగా వినియోగిస్తూ, ఎనర్జీ ఎఫిషియెన్సీ ఉపృత్తులను వాడటం ద్వారా విద్యుత్ ని ఆదా చేస్తు, నడక, సైక్లింగ్, ప్రజా రవాణాకు ప్రాధాన్యత ఇస్తామని, ఇల్లు, తోటలలో హానికరమైన రసాయనాలను ఉపయోగించామని,పరిశుభ్రత కార్యక్రమాలు,చెట్లు నాటడం చర్యల ద్వారా పర్యావరణ ప్రచారాల్లో పాల్గొంటామని ప్రతిజ్ఞ చేశారు.. అలాగే పాఠశాలలు, కళాశాలల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్. అర్చన యన్.సి.డి. ప్రోగ్రాం అధికారి గొల్లపల్లి రోడ్ లో ఉన్న క్రషర్ పాయింట్ లో పనిచేసే వారికి గాలి కాలుష్యం గూర్చి అవగాహణ కల్పించి, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు

## కరీంనగర్ పోలీస్ కమిషనర్ – అభిషేక్ మొహంతి

కరీంనగర్: కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత ఏసీపీ ల నుంచి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించకూడదని తెలిపారు. అనుమతులు లేకుండా ఎటువంటి సభలు సమావేశాలు, ర్యాలీలు నిర్వహించకూడదని సంబంధిత అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు అనుమతుల కోసం దరఖాస్తు చేయుడం ద్వారా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అట్టి కార్యక్రమానికి తగిన విధంగా పోలీసు శాఖ భద్రతాపరమైన చర్యలు చేపడుతుంది అన్నారు. ఈ చట్టం అమలులో వుండగా ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు, మారణాయుధాలను ధరించి సంచరించకూడదు. రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్ని సమీకరించకూడదు. జన సంచారం మరియు అనుమతి పత్రాలలో పేర్కొన్నబడిన ప్రాంతాలలో మ్యూజిక్ లు, పాటలు, ప్రసంగాలు, రణగొణ ధ్వనులు చేయవద్దని కోరారు. ఈ ఉత్తర్వులు ఈనెల 31 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని నగర పోలీస్ కమిషనర్ తెలిపారు.

# పీసీబీ నిర్ణయాన్ని తప్పుబట్టిన షోయబ్ అక్తర్

## ఛాంపియన్స్ ట్రోఫీ



ఇస్లామాబాద్ : భవిష్యత్‌లో భారత్‌లో నిర్వహించే ఐసిసి టోర్నీలకు వెళ్లకూడదన్న పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) నిర్ణయాన్ని ఆ జట్టు మాజీ పేసర్ షోయబ్ అక్తర్ వ్యతిరేకించారు. వచ్చే ఏడాది పాకిస్థాన్ వేదికగా నిర్వహించే ఛాంపియన్స్ ట్రోఫీపై సందిగ్ధత కొనసాగుతూనే ఉంది. ఆ దేశంలో పర్యటించేది లేదని ఇప్పటికే బీసీబీఐ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఛాంపియన్స్ ట్రోఫీ వన్డే టోర్నీని హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహించడానికి ససేమిరా అంటూ వచ్చిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఎట్టకేలకు దిగొచ్చింది. పాక్‌లో పర్యటించడానికి భారత్ నిరాకరిస్తున్న నేపథ్యంలో ఐసీసీ చెప్పినట్టే ఆ జట్టు మ్యాచ్‌లను తటస్థ వేదికలో నిర్వహించేలా హైబ్రిడ్ పద్ధతికి అంగీకరిస్తామని పీసీబీ తాజాగా పేర్కొంది. కానీ ఈ విషయంలో పాక్ బోర్డు ఓ మెలిక పెట్టింది. భవిష్యత్తులో తమ జట్టు కూడా ఐసిసి టోర్నీల కోసం భారత్‌కు వెళ్లకూడదని నిర్ణయిస్తే.. ఆ మ్యాచ్‌లను తటస్థ వేదికల్లో నిర్వహించేలా తమకు హామీ ఇవ్వాలని పేర్కొంది. అయితే.. ఈ నిర్ణయాన్ని ఆ జట్టు మాజీ పేసర్ షోయబ్ అక్తర్ వ్యతిరేకించాడు. ఓ క్రీడా ఛానల్‌తో మాట్లాడుతూ ఛాంపియన్స్ ట్రోఫీపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.

హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించే ఈ టోర్నీ రెవెన్యూలో అధిక వాటాను పీసీబీ డిమాండ్ చేయడాన్ని షోయబ్ అక్తర్ సమర్థించాడు. ఇది సరైన నిర్ణయమేనని పేర్కొన్నాడు. భవిష్యత్‌లో ఐసిసి ఈవెంట్‌ల కోసం భారత్‌కు వెళ్లకూడదన్న వైఖరిపై మాత్రం అభ్యంతరం వ్యక్తంచేశాడు. వారిని సొంతగడ్డపైనే ఓడించేలా పాక్ జట్టును నిర్మించాలని కోరాడు. హైబ్రిడ్ మోడల్‌లో ఛాంపియన్స్ ట్రోఫీని ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణపై సందిగ్ధత తొలగినట్లు తెలుస్తోంది. పాకిస్తాన్ ఆతిథ్యం ఇస్తున్న ఈ మెగా టోర్నీ హైబ్రిడ్ మోడల్‌లో జరగనున్నట్టు సమాచారం. అయితే మొన్నటివరకు ఛాంపియన్స్ ట్రోఫీ జరగడం అనుమానంగా సాగింది. పాకిస్థాన్‌కు ఎట్టిపరిస్థితుల్లోనూ టీమిండియాను పంపించబోమని బీసీసీఐ స్పష్టం చేయడం, మరోవైపు హైబ్రిడ్ మోడల్‌లోనే టోర్నీ నిర్వహిస్తామని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు పట్టుబట్టడంతో.. టోర్నీ నిర్వహణపై అనిశ్చితి ఏర్పడింది. ఇక హైబ్రిడ్ మోడల్‌లో ఛాంపియన్స్ ట్రోఫీని నిర్వహించడం దాదాపు ఖాయమైంది. భారత్ ఆడే మ్యాచ్‌లకు దుబారు వేదిక కానున్నట్లు సమాచారం. భారత్ సెమీస్, ఫైనల్ వరకు చేరుకుంటే. ఆ మ్యాచ్‌లను కూడా అక్కడే నిర్వహిస్తారు.

# సచిన్ రికార్డుకు చేరువలో జైస్వాల్.. మరో 283 రన్స్ చేస్తే ఆల్‌టైమ్ ఇండియా రికార్డు బ్రేక్!

**– ప్రస్తుతం అద్భుతమైన ఫామ్‌లో ఉన్న టీమిండియా యువ సంచలనం**

**– ప్రస్తుత క్యాలెండర్ ఇయర్‌లో టెస్టుల్లో జైస్వాల్ ఇప్పటికే 1,280 పరుగులు**

**– మరో 283 రన్స్ చేస్తే భారత్ తరపున ఒక క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక స్కోర్ చేసిన ఆటగాడిగా రికార్డు**

**– 2010లో 14 మ్యాచుల్లో 1,562 పరుగులు చేసిన సచిన్**




టీమిండియా యువ సంచలనం యశస్వి జైస్వాల్ ప్రస్తుతం అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. దాంతో ఈ ఏడాది పరుగుల వరద పారిస్తున్నాడు. ఇక బోర్డర్–గవాస్కర్ ట్రోఫీలో భాగంగా పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో ఈ యంగ్ ప్లేయర్ భారీ సెంచరీ (161) బాదిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో డకౌట్ అయిన అతడు.. రెండో ఇన్నింగ్స్‌లో అద్భుతంగా ఆడి శతకం నమోదు చేశాడు. దాంతో భారత్... ఆతిథ్య జట్టును ఏకంగా 295 పరుగుల తేడాతో మట్టికరిపించింది. ఈ అద్భుత ఇన్నింగ్స్ కారణంగా ఆసీస్ మీడియా మనోడిని పొగడ్తలతో ముంచేసింది. జైస్వాల్‌ను విరాట్ కోహ్లీతో పోల్చిన అక్కడి మీడియా అతడిని న్యూ కింగ్‌గా పేర్కొన్నాయి.

ఇక ఈ ఏడాది దుమ్మురేపుతున్న జైస్వాల్ స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో ఏకంగా 700కి పైగా పరుగులు చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత బంగ్లాదేశ్, న్యూజిలాండ్ సిరీసుల్లోనూ పర్వాలేదనిపించాడు. ఇలా ప్రస్తుత క్యాలెండర్ ఇయర్‌లో టెస్టుల్లో జైస్వాల్ ఇప్పటికే 1,280 రన్స్ చేశాడు. మరో 283 పరుగులు సాధిస్తే భారత్ తరపున ఒక క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక స్కోర్ చేసిన ఆటగాడిగా నిలుస్తాడు. ఇప్పటివరకు ఈ రికార్డు మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ పేరిట ఉంది. 2010లో సచిన్ 14 మ్యాచుల్లో 1,562 రన్స్ చేశారు. ఇండియా తరపున ఇప్పటివరకు ఈ పరుగులే అత్యధికం.

ఓవరాల్‌గా పాకిస్థాన్ క్రికెటర్ మహ్మద్ యూసఫ్ టాప్‌లో ఉన్నాడు. 2006లో 11 టెస్టుల్లో యూసఫ్ 1,788 పరుగులు చేశాడు. ఈ నెలలో మరో మూడు టెస్టులు ఆడే అవకాశం ఉన్నందున జైస్వాల్ ఆ రికార్డును బ్రేక్ చేసే ఛాన్సుంది. కాగా, బీజీటీలో భాగంగా అడిలైడ్ ఓవల్ వేదికగా ఈ నెల 6 నుంచి రెండో టెస్టు ప్రారంభం కానుంది.

# ఏడు నుంచి సీఎం కప్ క్రీడోత్సవాలు

**– 36 ఈవెంట్స్‌లో పోటీలు**



హైదరాబాద్: ఈ నెల ఏడు నుంచి జనవరి 2వరకు గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు సీఎం కప్ 2024 క్రీడోత్సవాలు నిర్వహించనున్నట్టు తెలంగాణ క్రీడా ప్రాదికార సంస్థ తెలిపింది. నెంబర్ వన్ క్రీడా రాష్ట్రంగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా సీఎం ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ విసత స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నది. ఈ క్రీడోత్సవాలను విజయంతం చేసేందుకు ఈ నెల 8 లోగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని విజ్ఞప్తి చేసింది. పోటీల్లో పాల్గొనే ప్రతి క్రీడాకారుని ప్రతిభను మదింపు చేసి, ప్రోత్సహిస్తారని సంస్థ తెలిపింది. మట్టిలో మాణిక్యాలను వెలికితీసీ , వారిని ప్రపంచ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలనే దృడ సంకల్పంతో ఈ పోటీలు నిర్వహించనున్నట్టు తెలిపింది. సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ కేటగిరీలలో పోటీలు జరుగుతాయని సంస్థ పేర్కొన్నది.

# టీ20 క్రికెట్‌లో ఉర్విల్ ప్రపంచ రికార్డు..



సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో గుజరాత్ యువ ఓపెనర్ ఉర్విల్ పటేల్ అదరగొడుతున్నాడు. ఈ క్రమంలో ప్రపంచ రికార్డు సృష్టించాడు. ఇటీవల జరిగిన ఐపీఎల్ వేలంలో అన్‌సోల్డ్ గా మిగిలిన ఉర్విల్ కేవలం 40 బంతుల్లోపే రెండు సార్లు శతకాలు సాధించాడు. నవంబర్ 27న త్రిపురపై 28 బంతుల్లోనే శతకం బాదేసిన ఈ గుజరాత్ ఓపెనర్.. తాజాగా ఉత్తరాఖండ్‌పై 36 బంతుల్లో సెంచరీతో విజృంభించాడు.

ఈ క్రమంలోనే టీ20 క్రికెట్‌లో 40 బంతులలోపే రెండు సెంచరీలు చేసిన తొలి ఆటగాడిగా ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. దీంతో ఉర్విల్ పై సోషల్ మీడియా వేదికగా క్రికెట్ అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. కాగా, రూ.30 లక్షల కనీస ధరతో ఐపీఎల్ మెగా వేలంలో నిలిచి ఉర్విల్ ను ఏ ప్రాంఛైజీ కొనేందుకు ఆసక్తి చూపలేదు. దీంతో అతను అన్‌సోల్డ్ గా మిగిలిపోయాడు.. కానీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో మాత్రమే తన సత్తా చాటుతున్నాడు.

# బుమ్రా వేలంలో ఉండి ఉంటే అద్భుతమే జరిగి ఉండేది: ఆశిష్ నెహ్రా ప్రశంసలు

**బౌలర్‌గా బుమ్రా ఎన్నోసార్లు అద్భుతాలు చేశాడన్న నెహ్రా**

**ఒత్తిడిని తట్టుకొన్న విధానం ప్రశంసనీయమన్న నెహ్రా**

**కివీస్‌తో వైట్ వాష్ తర్వాత జట్టును నడిపించిన తీరు అద్భుతమని వ్యాఖ్య**




టీమిండియా ఆటగాడు జస్‌ప్రీత్ బుమ్రాపై గుజరాత్ టైటాన్స్ కోచ్ ఆశిష్ నెహ్రా ప్రశంసలు కురిపించాడు. బుమ్రా ఐపీఎల్ వేలంలో ఉండి ఉంటే ఏదైనా అద్భుతమే జరిగి ఉండేదన్నారు. అతను వేలం బరిలో ఉంటే ఐపీఎల్ జట్లకు రూ.520 కోట్ల పర్స్ కూడా సరిపోయేది కాదన్నారు.

బౌలర్‌గా బుమ్రా ఎన్నోసార్లు అద్భుతాలు చేశాడని కితాబునిచ్చారు. రోహిత్ శర్మ అందుబాటులో లేకపోవడంతో ఆస్ట్రేలియా టూర్‌లో మొదటి మ్యాచ్‌కు అతను కెప్టెన్‌గా ఉన్నాడన్నారు. సహజంగానే బుమ్రాపై చాలా ఒత్తిడి ఉండాలని, కానీ ఒత్తిడిని తట్టుకొన్న విధానం ప్రశంసనీయమన్నారు. న్యూజిలాండ్‌తో సొంతగడ్డపై 0–3తో వైట్ వాష్ తర్వాత బుమ్రా జట్టును నడిపించిన తీరు అద్భుతమన్నారు. బోర్డర్–గవాస్కర్ ట్రోఫీ సిరీస్ తొలి టెస్టుకు బుమ్రా సారథ్యం వహించాడు. ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా చిత్తుగా ఓడింది. భారత్‌లో కివీస్ చేతిలో వైట్ వాష్ తర్వాత టీమిండియాను బుమ్రాను అద్భుతంగా నడిపించాడంటూ ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

బుమ్రా 2013 నుంచి ముంబైకి ఆడుతున్నాడు. బుమ్రాను ఈ జట్టు ఒక్కసారి కూడా విడిచిపెట్టలేదు. ఈసారి మెగా వేలానికి ముందు జట్టుకు ఐదు టైటిల్స్ అందించిన రోహిత్ శర్మను కాదని తొలి ప్రాధాన్య ఆటగాడిగా బుమ్రాను రూ.18 కోట్లకు రిటైన్ చేసుకుంది. రోహిత్ శర్మను రూ.16.30 కోట్లకు అట్టిపెట్టుకుంది.

# పంత్ తో లక్నో బలోపేతం



రానున్న ఐపిఎల్ సీజన్‌లో లక్నో సూపర్‌జెయింట్స్ మెరుగైన ప్రదర్శన చేయడం ఖాయమని ఆ జట్టు ఓనర్ సంజీవ్ గొయెంకా జోస్యం చెప్పారు. రిషబ్ పంత్ చేరికతో తమ జట్టు మరింత బలోపేతంగా మారిందన్నారు. అతని కోసం భారీ మొత్తం చెల్లించామన్నారు. పంత్ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతాడని ఆశిస్తున్నట్టు వివరించారు. లక్నో టీమ్‌లో ప్రతిభావంతులైన ఆటగాళ్లకు కొదవలేదన్నారు. పంత్, పూరన్, మిఛెల్ మార్ష్, మార్‌క్రమ్ వంటి అగ్రశ్రేణి ఆటగాళ్లు తమకు అందుబాటులో ఉన్నారన్నారు. ఇక కెప్టెన్‌ను ఎవరిని నియమించాలనే దానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదన్నారు. తమ జట్టులో సారథ్యం వహించే ఆటగాళ్లు చాలా మందే ఉన్నారని సంజీవ్ పేర్కొన్నారు.

# నేను ఎదుర్కొన్న గొప్ప బౌలర్ బుమ్రా... ఈ విషయం నా మనవళ్లకు చెబుతా: ట్రావిస్ హెడ్

**టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాపై సర్వత్రా ప్రశంసలు**

**ఆసీస్ ప్లేయర్లు సైతం మనోడిపై వరుసపెట్టి పొగడ్తల వర్షం కురిపిస్తున్న వైనం**

**క్రికెట్ చరిత్రలోనే అత్యంత గొప్ప బౌలర్లలో ఒకడిగా బుమ్రా కెరీర్‌ను ముగిస్తాడన్న హెడ్**




టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ప్రస్తుతం ప్రపంచ అత్యుత్తమ బౌలర్‌గా ప్రశంసలు అందుకుంటున్నాడు. అన్ని ఫార్మాట్ల క్రికెట్‌లోనూ బుమ్రాను మించిన వర్తమాన పేసర్ మరొకరు లేరంటూ సర్వత్రా ప్రశంసలు కురుస్తున్నాయి. ఇక ఎప్పుడూ భారత ప్లేయర్లను పొగడని ఆస్ట్రేలియా ఆటగాళ్లు సైతం మనోడిపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. జస్ప్రీత్ బుమ్రా లాంటి గొప్ప బౌలర్‌ను ఎదుర్కొన్నానని తాను తన మనవళ్లకు చెబుతానని తాజాగా ఆసీస్ స్టార్ ప్లేయర్ ట్రావిస్ హెడ్ పేర్కొన్నాడు. "బుమ్రా బౌలింగ్‌లో బ్యాటింగ్ చేయడం అంత సులువేమీ కాదు. అతని బౌలింగ్‌ను ఎదుర్కోవడం అనేది ఎంతో సవాలుతో కూడుకుంది. కానీ తనతో ఆడడం బాగుంటుంది.

బుమ్రాతో ఆడే సిరీస్ ఏదీ బాగాలేదు అనిపించదు. అతణ్ని ఇంకా ఎక్కువసార్లు ఎదుర్కోవాలి. కానీ ప్రతిసారీ అది సవాలుగానే అనిపిస్తుంది. ఇక ఒకసారి కెరీర్ ముగిశాక ఆలోచించుకుంటే.. నేను అతణ్ని ఎదుర్కొన్నాను అని నా మనవళ్లకు చెప్పుకోడానికి చాలా బాగుంటుంది. క్రికెట్ చరిత్రలోనే అత్యంత గొప్ప బౌలర్లలో ఒకడిగా బుమ్రా కెరీర్‌ను ముగిస్తాడు" అని ట్రావిస్ హెడ్ చెప్పుకొచ్చాడు.

# ఇరకాటంలో బీసీసీఐ.. అంతా పాకిస్థాన్ వల్లే..




ఎరక్కపోయి ఇరుక్కుంది భారత క్రికెట్ బోర్డు. ఒక సమస్య నుంచి బయటపడే క్రమంలో మరో దాంట్లో ఇరుక్కుంది. దీంతో ఏం చేయాలో బోర్డు పెద్దలకు అర్థం కావడం లేదు.

అయితే దీనంతటికీ పాకిస్థానే కారణమని చెప్పాలి. ఆ దేశ క్రికెట్ బోర్డు (పీసీబీ) చేసిన పనికి బీసీసీఐ పెద్దలు టెన్షన్ పడుతున్నారు. ఉన్న సమస్యలు చాలక కొత్తది తీసుకొచ్చారు.. వీళ్లు మారరు అంటూ పాకిస్థాన్‌ను తిట్టుకుంటున్నారు. అసలు బీసీసీఐ ఎదుర్కొంటున్న ఆ కొత్త సమస్య ఏంటి? దీని నుంచి బోర్డు బయటపడాలంటే ఉన్న మార్గాలు ఏంటి? అనేది ఇప్పుడు చూద్దాం..

పాక్ కొత్త మెలిక

ఛాంపియన్స్ ట్రోఫీ వివాదం మళ్లీ మొదటికొచ్చింది. భద్రతా కారణాల రీత్యా ఆ దేశానికి టీమిండియాను పంపేది లేదంటూ ఐసీసీకి బీసీసీఐ తేల్చిచెప్పింది. దీనికి పాకిస్థాన్ ఒప్పుకోలేదు. అయితే హైబ్రిడ్ మోడల్‌లో టోర్నీ నిర్వహణకు అంగీకరించాలని.. లేకపోతే టోర్నీని వేరే దేశానికి తరలిస్తామంటూ పాక్‌కు వార్నింగ్ ఇచ్చింది ఐసీసీ. వేరే మార్గం లేకపోవడంతో దీనికి పీసీబీ ఓకే చెప్పింది. అయితే ఓ మెలిక కూడా పెట్టింది. తమ దేశానికి టీమిండియా రావడం లేదు కాబట్టి భవిష్యత్తులో భారత్‌లో నిర్వహించే ఐసీసీ ఈవెంట్స్‌కు తమ టీమ్ కూడా రాదని, ఇరు దేశాల మధ్య మ్యాచుల్ని తటస్థ వేదికల్లో జరపాలని షరతు పెట్టింది. ఈ మేరకు బీసీసీఐ నుంచి లిఖితపూర్వకంగా హామీ కావాలని డిమాండ్ చేస్తోంది. దీంతో మన బోర్డు ఇరకాటంలో పడింది. హైబ్రిడ్ మోడల్‌పై పాక్ ట్విస్ట్ ఇవ్వడంతో బీసీసీఐ పెద్దలకు ఏం చేయాలో పాలుపోవడం లేదు.

బీసీసీఐ ససేమిరా

వన్డే, టీ20 ఫార్మాట్లలో ఛాంపియన్స్ ట్రోఫీ సహా వరల్డ్ కప్స్ కూడా భారత్‌లో నిర్వహిస్తుంటారు. ఇప్పుడు పాక్ టీమ్ భారత్‌కు రాబోం, అక్కడ ఆడబోం అనడంతో బీసీసీఐ సీరియస్ అవుతోంది. పాక్‌లో భద్రతా సమస్యలు, ఉగ్రవాదం లాంటివి ఉన్నాయి కాబట్టి టీమిండియాను పంపడం లేదు. కానీ భారత్‌లో అలాంటి ఏ ప్రాబ్లమ్ లేదు. పీసీబీ కావాలనే ఓవరాక్షన్ చేస్తోందని.. వాళ్లు పెట్టిన షరతుకు అంగీకరించేది లేదని కరాఖండీగా చెబుతోంది. దీంతో ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణ అంశం మళ్లీ మొదటికొచ్చింది. రోజురోజుకీ మరింత ముదురుతున్న ఈ వివాదాన్ని ఐసీసీ కొత్త ఛైర్మన్ జైషా ఎలా కొలిక్కి తీసుకొస్తారో చూడాలి.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**